RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 సంచిక 17 ఎడిటర్: జేరిపోతుల సంపత్, కరీంనగర్ మంగళవారం 21-04-2026 పేజీలు: 8, వెల : 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



2వ పేజీలో...

## నేతాజీపై పదేపదే..

# పిటిషన్లా?

## సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

- నేతాజీపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని కొట్టివేసిన సుప్రీంకోర్టు
- నేతాజీని 'జాతీయ పుత్రుడిగా' ప్రకటించాలన్న వినతి తిరస్కరణ
- పదేపదే ఇలాంటి పిటిషన్లు వేయొద్దని పిటిషనర్‌కు తీవ్ర హెచ్చరిక
- చారిత్రక అంశాలపై తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం
- గతంలో నేతాజీ అస్థికలపైనా ఇలాంటి పిటిషన్‌ను తిరస్కరించిన వైనం

ఢిల్లీ,: నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సంబంధించిన చారిత్రక అంశాలపై పదేపదే ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలు కావడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భారత స్వాతంత్ర్యం నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్‌ఏ) వల్లే సాధ్యమైందని ప్రకటించాలని, ఆయనకు 'జాతీయ పుత్రుడు' హోదా ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సోమవారం కొట్టివేసింది.



## కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న

# సీఎం రేవంత్‌రెడ్డి

**- కాళేశ్వరం విస్తరణకు రేవంత్ శంకుస్థాపన**

**- రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం**

జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 20(తెలంగాణ వాణి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం లోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమ వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు.



2వ పేజీలో...



## మళ్లీ వచ్చేది 100 శాతం

# బీఆర్ఎస్ ప్రభుత్వమే

2వ పేజీలో...

**జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్**

జగిత్యాల, ఏప్రిల్ 20(తెలంగాణ వాణి):నూటినూరు శాతం మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘాటించారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ చాలా భయంకరమైన పరిస్థితుల్లో ఉండే, దుఖం వచ్చేది ఎమ్మెల్యేలుగా ఉన్ను ఏం చేయలేని పరిస్థితి.. ఆగమాగం. ఎట్లుండె తెలంగాణ. తెలంగాణ రాకముందు ఎంత భయంకరమైన బాధలుండే.. ఎంత కష్టముండే.తెలంగాణ సమాచారం. అసెంబ్లీలో వరంగల్ ఎమ్మెల్యే ఉండే ఏదో విషయంలో ఆయన మాట్లాడపోతే .. ఏ అసెంబ్లీలో తెలంగాణ అని మాట్లాడొద్దు.. అనొద్దు.. నిషేధం. అంత భయంకరమైన వివక్ష. మన భాష, మన బతుకు మీద, మన నీళ్ల మీద దాడి, మన ఉద్యోగాల మీద మన వనరుల మీద, మన ఆస్తుల మీదమొత్తం దోపిడీ చేయడం తప్ప ఇక్కడి ప్రజలను బికారీల్లాగా వదిలిపెట్టారని కేసీఆర్ అన్నారు.



2వ పేజీలో...

## 30 వరకు అజారుద్దీన్

# మంత్రి పదవి

ఈలోగా ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదించాలి

సిఎం వినతితో గవర్నర్ ఆమోదంస్తారా అన్న ఉత్కంఠ



## తెచ్చుకున్న తెలంగాణను

# ఆగం చేశారు

2వ పేజీలో...

- ప్రజలఆశలపై మట్టి కొట్టారు
- అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు
- హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల

ఖమ్మం, : గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపిం చారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకు న్నారని విమర్శించారు. అవినీతి, అక్రమా లతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండి పడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రితీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలు వలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతు న్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ ఎస్‌లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజ కీయ భవిష్యత్తు అంధకారంలో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు.

## పెద్దపల్లి జిల్లాలో దారుణం..

## మూడేళ్ల చిన్నారిని

# పీక్కుతిన్న కుక్కలు



పెద్దపల్లి వివరాల్లోకి వెళ్తే.. ఒడిశాకు చెందిన ఓ కుటుంబం బతుకుదెరువు కోసం కాట్నపల్లి గ్రామానికి వచ్చి ఇక్కడి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నది. ఆ కుటుంబానికి చెందిన చిన్నారి దివ్య బెహ్రా (3) సోమవారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడికి దిగాయి. చిన్నారిని నోట కరుచుకుని పొలాల్లోకి లాక్కెళ్లాయి. అక్కడ చిన్నారిని పీక్కుతిన్నాయి. దీంతో చిన్నారి మరణించింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.



2వ పేజీలో...

## బీజేపీని ముంచేస్తున్న

# సొంత నేతలు

హైదరాబాద్,: తెలంగాణ రాజకీ యాల్లో తిరుగులేని శక్తిగా ఎదగా లని కలలు కంటున్న భారతీయ జన తా పార్టీకి ఇప్పుడు బయటి ప్రత్య ర్థుల కంటే లోపలి శత్రువులే ఎక్కువ య్యారు. కొత్త రక్తాన్ని ఎక్కించుకుని పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన సమయంలో.. కొందరు నేతలు చేరి కలకు బ్రేక్ వేస్తున్నారు. కొత్త వా ళ్లు వస్తే తమ ఉనికికి ఎక్కడ ముంపు ముంచుకొస్తుందోనని భయపడుతు న్నారు. దీంతో నేతల మధ్య విభే దాలు తారస్థాయికి చేరాయి.రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు పగ్గాలు చేపట్టినప్పటి నుండి పార్టీని ఒకతాటిపైకి తెచ్చేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు.

## అన్నీ ఫ్రీ..

# కానీ చదువు ఎక్కడ ?

2వ పేజీలో...

**ఇంజనీరింగ్ కాలేజీలో షాకింగ్ వాస్తవాలు**

భద్రాద్రి బ్యూరో (తెలంగాణ వాణి): భద్రాద్రి జిల్లా పరిసర ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీపై సంచలన ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. "అన్నిఫ్రీ" అంటూ విద్యార్థులను ఆకర్షిస్తున్న ఈ కాలేజీలో నాణ్యమైన బోధన, కనీస సదుపాయాలు లేవని విద్యార్థులు, స్థానికులు చెబుతున్నారు. కాలేజీలో సుమారు 60 శాతం ఫ్యాకల్టీ "వేలిముద్ర ఫ్యాకల్టీ"గా మాత్రమే ఉన్నారని, వాస్తవానికి వారు తరగతులకు హాజరుకాకుండా కేవలం పేరుకు మాత్రమే చూపిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



# బీజేపీని ముంచేస్తున్న సొంత నేతలు



ఆయన నిరంతరం జిల్లాల్లో పర్యటిస్తూ, కార్యకర్తలను కలుస్తూ పార్టీలో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, క్షేత్రస్థాయిలో అధ్యక్షుడు పడుతున్న కష్టానికి ఇతర ముఖ్య నాయకుల నుండి ఆశించిన మద్దతు లభించడం లేదనే విమర్శలు బలంగా ఉన్నాయి. పార్టీని తమ సొంత సంస్థగా భావించి పని చేయాల్సిన అగ్ర నేతలు, కేవలం తమ వ్యక్తిగత అజెండాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనివల్ల సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని పార్టీ అంతర్గత వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఏ పార్టీలోనైనా పాత వారు, కొత్తగా వచ్చిన వారి మధ్య చిన్నపాటి ఘర్షణలు సహజం. కానీ తెలంగాణ బీజేపీలో ఈ అంతరం అంతకంతకూ పెరుగుతోంది. ఇతర పార్టీల నుండి వచ్చిన సీనియర్ నేతలకు, పార్టీని నమ్ముకున్న పాత కాపులకు మధ్య సయోధ్య కుదరడం లేదు. బయటకు అందరూ నవ్వుతూ కనిపిస్తున్నా, లోపల మాత్రం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, ఎదుటివారిని తక్కువ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కవరింగ్ రాజకీయాల వల్ల పార్టీ ఎదుగుదల కుంటుపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణలో రాజకీయ పరిస్థితులు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని భావించి, కాషాయ తీర్థం పుచ్చుకోవాలని

మొదటిపేజీ తరువాయి...

భావిస్తున్న పెద్ద తలకాయలు ఇప్పుడు వెనకడుగు వేస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పార్టీలో ఉన్న నేతలేనని తెలుస్తోంది. ఎవరైనా కొత్త నేతలు పార్టీలోకి వస్తామంటే, ప్రస్తుతం ఉన్న నాయకులు వారిని ప్రోత్సహించాల్సింది పోయి, "మాకే దిక్కు లేదు, మమ్మల్ని ఇక్కడ ఎవరూ గౌరవించడం లేదు, మీరు వచ్చి ఏం చేస్తారు?" అంటూ భయపెట్టి నిరుత్సాహపరుస్తున్నారట. ఈ పరిస్థితి వల్ల పార్టీలోకి రావాలనుకున్న వారు పెనం మీద నుంచి పొయ్యిలో పడటం ఎందుకని భావిస్తూ ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. బీజేపీలో నెలకొన్న ఈ వింత పరిస్థితికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఉదాహరణగా నిలుస్తున్నారు. ఆయన బీజేపీలో చేరడం ఖాయమని, కేవలం ముహూర్తం మాత్రమే బాకీ ఉందని పార్టీ నేతలే స్వయంగా ప్రచారం చేశారు. కానీ అనూహ్యంగా ఆయన కమలాన్ని కాదని గులాబీ గూటికి చేరుకున్నారు. ఆయన పార్టీ మారడానికి బీజేపీలోని అంతర్గత కుమ్ములాటలు, నాయకుల మధ్య ఉన్న విభేదాలే ప్రధాన కారణమని ఇప్పుడు పార్టీలో చర్చ మొదలైంది. ఒక సీనియర్ నేతను కూడా పార్టీలోకి ఆహ్వానించి, నిలబెట్టుకోలేని స్థితిలో తెలంగాణ బీజేపీ ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని చేర్చుకుని, వారికి ఉన్నత పదవులు ఇచ్చి పార్టీని అధికారంలోకి తెస్తున్న హైకమాండ్ వ్యూహాలు తెలంగాణలో మాత్రం రివర్స్ అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో క్యాడర్ సిద్ధంగా ఉన్నా, నాయకుల మధ్య ఐక్యత లేకపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతోంది. ఇప్పటికైనా అగ్ర నాయకత్వం జోక్యం చేసుకుని ఈ అంతర్గత విబేధాలను పరిష్కరించకుంటే, అధికారంలోకి రావాలన్న కల కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# అన్ని ఫ్రీ... కానీ చదువు ఎక్కడ ?




ఇంకా ఆర్థిక అక్రమాల ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. కాలేజీ నిర్వాహకులు కొంతమందిని ఫ్యాకల్టీగా చూపించి, వారికి నెలకు 30-40 వేల జీతం అకౌంట్లలో జమ చేస్తున్నట్లు రికార్డులు సృష్టిస్తారు. అనంతరం ఆ డబ్బును తిరిగి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ "ఫ్యాకల్టీ"లు కాలేజీకి రావాల్సిన అవసరం లేకుండా, వారి ఇళ్ల దగ్గరే హాజరు నమోదు చేసే విధానం అమలు చేస్తున్నారని తెలుస్తోంది. అంతేకాదు, బయోమెట్రిక్ మెషీన్‌ను కాలేజీ నిర్వాహకులే ఇంటింటికీ తీసుకెళ్లి వేలిముద్రలు తీసుకుంటూ అటెండెన్స్ నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. దీనికోసం ఒక్కొక్కరికి 4,500 నుంచి 5,000 వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం.

మొదటిపేజీ తరువాయి...

అధికారుల తనిఖీలు ఉంటే మాత్రం అందరినీ కాలేజీకి పిలిపించి పరిస్థితిని సర్దిచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. విద్యా ప్రమాణాలు కూడా తీవ్రంగా పడిపోయినట్లు తెలుస్తోంది. ల్యాబ్‌లలో అవసరమైన పరికరాలు లేవని, ఉన్న కంప్యూటర్లు కూడా పని చేయవని విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీలో ఎక్కువమంది ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులే కావడంతో, ఫీజుల భారం లేకపోవడం వల్ల చదువుపై ఆసక్తి తగ్గిందని, హాజరు విషయంలో కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఇక మౌలిక సదుపాయాల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలేజీలోని టాయిలెట్ల దుస్థితిపై ఫిర్యాదు చేసిన ఓ విద్యార్థిని లక్ష్యంగా చేసుకుని కొంతమంది ఉపాధ్యాయులు వేధింపులకు గురి చేసిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన కాలేజీలో ఉన్న వాస్తవ పరిస్థితులను బట్టబయలు చేస్తోందని విద్యార్థులు అంటున్నారు. బయటకు మాత్రం "గ్రేడ్లు, ఫలితాలు" పేరుతో గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా, లోపల చదువు, క్రమశిక్షణ పూర్తిగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# 30 వరకు అజారుద్దీన్ మంత్రి పదవి

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, ఏప్రిల్ 20 : గతేడాది అక్టోబర్ 31న అజారుద్దీన్ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు. నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యుడు కాకుండా మంత్రి పదవి చేపడితే కచ్చితంగా ఆరు నెలల్లో ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అజారుద్దీన్‌కు ఈ నెల 30తో ఆ గడువు ముగుస్తుంది. ఈలోగా ఆయన ఎమ్మెల్సీ కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయక తప్పదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముందు హడావిడిగా ఆయనను కేబినేట్‌లోకి తీసుకున్నారు. ప్రస్తుతం గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై గత బీఆర్ఎస్ నుంచి వివాదాలు కొనసాగుతున్నాయి . కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లను మంత్రివర్గం సిఫార్సు చేసింది. దీన్ని బీఆర్ఎస్ నేతలు న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఇద్దరి ఎమ్మెల్సీ పదవులను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆ తర్వాత మంత్రివర్గం అమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును చేర్చి.. మళ్లీ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేసింది కానీ, విషయం న్యాయస్థానంలో ఉండటంతో వారు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తెలంగాణలో ఎమ్మెల్సీల ఎంపికకు తమ ఉత్తర్వులు అడ్డుకావని ఇటీవల సుప్రీంకోర్టు చెప్పిన నేపథ్యంలో.. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్సీ ఫైల్ క్లియరెన్స్ కోసం సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌ను కలిసినట్టు సమాచారం. వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించాలని కోరారు. ఈ వారం, పదిరోజుల్లో గవర్నర్ ఆమోదిస్తే అజారుద్దీన్ మంత్రిగా ఉంటారు. లేదంటే మళ్లీ మాజీ కాక తప్పదు. గవర్నర్ కోర్టులో ఇప్పుడు బాల్ ఉంది. ఇద్దరు ఎమ్మెల్సీల్లో కోదండరాం పేరును ఆమోదించేందుకు గవర్నర్ సానుకూలత వ్యక్తం చేసినట్టు తెలిసింది. అజారుద్దీన్ విషయంలో సందిగ్ధంలో ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఏసీబీ కేసు నమోదైందని, మూడు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని గవర్నర్ కార్యాలయం గుర్తించినట్టు తెలిసింది. రూ. 3. 8కోట్ల ఆర్థిక అవకతవకల మీద ఈడీ విచారణ ఎదుర్కొని, ఇదే కేసులో ఆయనపై చార్జ్‌షీట్ ఉన్నదని గుర్తించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫైల్‌ను న్యాయసమీక్షకు పంపినట్టు తెలిసింది. న్యాయనిపుణుల సలహా మేరకు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసేందుకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభ్యంతరం వ్యక్తం చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఆర్థిక అవకతవకల కేసులో ఈడీ విచారణ ఎదుర్కొన్న నేపథ్యంలో ఆయన్ను నేరుగా ఎమ్మెల్సీగా ఆమోదించేందుకు అంగీకరించలేదని తెలిసింది. న్యాయనిపుణుల సలహా తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ తేల్చిచెప్పినట్టు తెలిసింది. అజారుద్దీన్‌కు మరో 10రోజులే డెడ్‌లైన్ ఉన్నది. ఆయన మంత్రిగా కొనసాగాలంటే ఈలోగా ఎమ్మెల్సీ కావాల్సిన అనివార్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం గవర్నర్‌తో భేటీ అయ్యారు. గవర్నర్ కోటాలో ముద్దసాని కోదండరాంరెడ్డి, మహ్మద్ అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే గవర్నర్‌కు పంపింది. ఈ ఇద్దరు పేర్లను ఆమోదించాల్సిందిగా రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను అభ్యర్థించారు. గవర్నర్ తీసుకునే నిర్ణయంతో ఈ ఇద్దరి భవితవ్యం ఆధారపడి ఉంది..

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

మొదటిపేజీ తరువాయి...

టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేదనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ. 8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ. 1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాళేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్సవానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదని గుర్తు చేశారు. రుణ మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర సృష్టించారని మంత్రి తుమ్మల వెల్లడించారు. 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. రుణ మాఫీపై విమర్శలు చేసే హక్కు హరీశ్‌కు లేదన్నారు. భారతదేశంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కబ్జాలు, కమీషన్ల గురించి బీఆర్ఎస్‌కు తెలిసినంత ఏ పార్టీకి తెలియదన్నారు. సిద్దిపేటలో ఆరు నెలల్లో అత్యాధునిక టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. అవినీతి పరుల విమర్శలు, శాపనార్థాలు పట్టించుకోమని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, రాష్ట్రంలో అన్ని వర్గాలు, అన్ని జాతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# మళ్లీ వచ్చేది 100 శాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే



మొదటిపేజీ తరువాయి...

గంజి కేంద్రాలు పెట్టేవాళ్లు..: రైతాంగం ఆగమాగమైపోయి చెట్టుకొకలు పుట్టుకొకరు అయిపోయారని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కాలువ ఉన్నట్వంటి జగిత్యాల, మెట్‌పల్లి, చొప్పదండి ప్రాంతాల నుంచి కూడా దుబాయికి, బొంబాయికి వలసలు, పాలమూరు జిల్లా అయితే భయంకరమైన వలసలు. కొన్ని పార్టీలు చేసే పని చూస్తే బాధ కలిగేది. మహబూబ్‌నగర్ జిల్లాలో నూటికి 90 మంది యువకులు వలస. బతుకాలంటే బతుకపోవాలే. అక్కడ బతుకు లేదు. ఉన్న ముసలోళ్లకు వాళ్లు డబ్బులు పంపిస్తే కంట్రోల్ బియ్యం కొనుక్కొని తిని బతకాలి. అండ్ల కొంతమందికి అందకపోతే కొన్ని పార్టీల వాళ్లు తామేదో గొప్పతనం చేసినట్టు గంజి కేంద్రాలు పెట్టేవాళ్లు. అంత అద్వాన్న స్థితికి తెలంగాణను దిగజార్చారు. అది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వం కావొచ్చు. మంచినీళు ఇయ్యలె. కరెంట్ ఇయ్యలె. మనదగ్గర నిలదీసే నాయకులు లేరు. అందరూ కట్టుబానిసలైపోయారు. ఆ పరిస్థితుల్లో మూలిగే నక్క మీద తాటికాయ ఆనాడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డగోలుగా కరెంట్ చార్జీలు పెంచిండు. తెల్లారే నేనొక ఉత్తరం రాసిన. నీ కరెంట్ చార్జీల పెంపుదల వాపసు తీసుకో. లేకపోతే ఈ సమైక్య రాష్ట్రంలో మాకు న్యాయం జరుగదని నేను తెలంగాణ ఉద్యమానికి పోవాల్సి వస్తదని చెప్పిన. ఆయన తీసుకోలేదు. కొంతమంది రైతులు పోరాటానికి హైదరాబాద్‌కు వస్తే పట్టపగలు 11:30 గంటలకు విచ్చలవిడిగా కాల్చి చంపేస్తే ముగ్గురు రైతులు అక్కడికక్కడే చనిపోయారు. ఇక లాభం లేదు. ఆ తర్వాత నిర్ణయం తీసుకున్నం. ఎదురు తిరిగితే వీళ్లు కాల్చి చంపారు. జెండా ఎత్తడం తప్ప మార్గం లేదని చెప్పి ఆనాడు తెలంగాణ ఉద్యమానిక శ్రీకారం చుట్టినం. వెంబడి ఎవరు వచ్చినా రాకున్న ఆరే ప్రజలున్నరు.. యువకులున్నరు అని బయలు దేరిన అని కేసీఆర్ అన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి , మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తిదితరులు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు , పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యారేజ్ మరమ్మత్తులు ఎంతవరకు వచ్చాయి, వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు






భద్రత, భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతాఏర్పాట్లు చేశారు.మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

# నేతాజీపై పదేపదే పిటిషన్లా?

మొదటిపేజీ తరువాయి...

సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిటిషనర్ పినాక్‌పాణి మొహంతి గతంలోనూ ఇదే తరహా పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "కేవలం పాప్యులారిటీ కోసమే పిటిషనర్ ఇలాంటి పనులు చేస్తున్నట్లు కనిపిస్తోంది. చారిత్రక వాస్తవాలను న్యాయస్థానాలు నిర్ధారించలేవు" అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. పిల్ అధికార పరిధిని దుర్వినియోగం చేయవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది. నేతాజీ పుట్టినరోజు జనవరి 23, ఐఎన్ఏ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 21 తేదీలను జాతీయ సెలవులుగా ప్రకటించాలని, కటక్‌లోని ఆయన జన్మస్థలాన్ని జాతీయ మ్యూజియంగా గుర్తించాలని పిటిషన్‌లో కోరారు. భవిష్యత్తులో పినాక్‌పాణి మొహంతి ఇదే అంశంపై ప్రజా ప్రయోజనాల పేరుతో ఎలాంటి వ్యాజ్యం దాఖలు చేసినా స్వీకరించవద్దనిసుప్రీంకోర్టు తన రిజిస్ట్రీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు,నేతాజీ భౌతిక అవశేషాలను జపాన్ నుంచి భారత్‌కు తీసుకురావాలని కోరుతూ మార్చి 12న దాఖలైన మరో పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించడం తెలిసిందే. "ఈ అంశంపై ఇంకెన్నిసార్లు కోర్టుకు వస్తారు?" అని అప్పుడు ప్రశ్నించిన ధర్మాసనం, నేతాజీ ఏకైక చట్టబద్ధమైన వారసురాలిగా ఉన్న ఆయన కుమార్తె అనితా బోస్ నేరుగా కోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఆమె తెరవెనుక నుంచి పోరాడలేరని కూడా వ్యాఖ్యానించింది.

## మాట నమ్మి దీక్ష బంద్ చేసినం..

# తెల్లారే ఆంధ్రోళ్ల రాజీనామాల డ్రామా

### బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

జగిత్యాల : హైదరాబాద్ సిటీలో మనోళ్లకు పోలీస్ ఉద్యోగం, సెప్రాసి ఉద్యోగం కూడా దొరకదని తెలిసి అప్పుడు నాకు తిక్కరేగింది. నేను బతకుండగానే చావో రేవో తేల్చుకోవాలని ఆ రోజే మేము శపథం కట్టినం. సిద్దిపేటలో ఉద్యోగ గర్జన చేసి కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో యాందాకైనా మంచిదే దేక్‌లేంగే అని చెప్పి ఆనాడు ఆమరణ నిరాహార దీక్షకు వెళ్లినమని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.తెలంగాణ సమాచారం జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. ఆమరణ నిరాహార దీక్షకు బయలుదేరితే తెలంగాణ మొత్తం అల్లకల్లోలమైంది. మీరు కూడా ఎక్కడోళ్లు అక్కడ వంద గ్రామాల్లో టెంట్లు, లొల్లులు..పార్లమెంట్‌లో అల్లకల్లోలం. ప్రజలంతా గందరగోళం చేస్తే అప్పుడు కేంద్రమంత్రి చిదంబరం ఒక ప్రకటన ఇచ్చిర్రు.. తెలంగాణ ఏర్పాటు చేస్తం నువ్వు దీక్ష బంద్ చేయాలని మాటిస్తే నమ్మి దీక్ష బంద్ చేసినం. తెల్లారి ఆంధ్రోళ్లు రాజీనామాల డ్రామా. మూడో రోజుకే మళ్లీ వెనక్కి వెళ్లిపోయింది. మళ్లీ అన్ని పార్టీలతో జేఏసీ పెట్టి మళ్లీ మూడున్నరేండ్లు భయంకరంగా కొట్లాడితే మీరందరూ ఎక్కడోళ్లడక్కడ ఆశీర్వదిస్తే తెలంగాణ వచ్చిందన్నారు.

# సంపాదకీయం

## విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !

ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓ రకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమగ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్దంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తిరస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉంటారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కారుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9 మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటం పై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకో వాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

## మహనీయుల ఆశయాలు కొనసాగించాలి

### కలెక్టరేట్ లో ఘనంగా మహాత్మ బసవేశ్వరుని జయంతి



జగిత్యాల: ఏప్రిల్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి): జగిత్యాల కలెక్టరేట్‌లో తత్వవేత్త, సామాజిక సంస్కర్త మహాత్మ బసవేశ్వర (బసవన్న) జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ 12వ శతాబ్దపు తత్వవేత్తగా బసవేశ్వరుడు సమానత్వాన్ని బోధించారని, అనుభవ మంటపం స్థాపించారని అన్నారు. కుల, లింగ, వర్ణ విభేదాలను వ్యతిరేకించిన మహాత్మా బసవేశ్వరుని తత్వాలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని అన్నారు.సమాజంలో అహింస ద్వారా సమాజానికి మంచి మార్గాన్ని ఎన్నుకొని జీవించేలా బసవేశ్వడు బోధనలుచేశాడని గుర్తు చేశారు.

సమానత్వం, సత్యం, న్యాయం వంటి మహోన్నత విలువలను మన జీవన విధానంగా మార్చాలని బోధించిన మహానుభావుడు బసవన్న. అట్టడుగువర్గాల ప్రజలు ఉన్నతంగా జీవిం చేవిధంగా బసవేశ్వరుడు బరోసా కల్పించాడన్నారు. సమాజ హితం కోసం పాటుబడిన బసవేశ్వరుడి మార్గం అందరికి ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా బి.సి వెల్ఫేర్ అధికారి జి. సునీత, జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాలను సందర్శించిన జెడ్పీ సీఈఓ



రాయికల్ : ఏప్రిల్ 20(తెలంగాణ వాణి):99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా అల్లీపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీ.సీ సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాలను సీఈఓ గౌతమ్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలను,వంట సామాగ్రి నాణ్యతను,శౌచాలయం ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, గ్రామ ఇన్‌ఛార్జ్ సెక్రెటరీ శ్రీహరి, 8వ వార్డ్ మెంబెర్ అనుమల్ల రాజ్‌కుమార్, కారోబార్ రాజేందర్ మహాత్మ జ్యోతి పూలే ప్రిన్సిపాల్ స్వప్నకుమారి, అసిస్టెంట్ ప్రిన్సిపల్ గంగ ప్రసాద్, డిప్యూటీ వార్డెన్ కిషోర్, హెల్త్ సూపర్వైజర్ నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్



చౌటుప్పల్, ఏప్రిల్ 20 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలంలోని ఎనగంటి తండా, అల్లాపురం, పీపల్ పాహాడ్, దేవలమ్మ నాగారం, కొయ్యలగూడెం, చిన్నకొండూరు, మసీదుగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ మధ్య దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు ధాన్యం అమ్మి నష్టపోకూడదన్నారు. ప్రభుత్వం ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ. 2,389, బి-గ్రేడ్ ధాన్యానికి రూ. 2,369 గిట్టుబాటు ధర చెల్లిస్తున్నదని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కల్లాలలోనే శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో రైతులు, హమాలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వీరాభాయి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, కొయ్యలగూడెం సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్, అల్లాపురం సర్పంచ్ టేకుల మంజుల, ఎనగంటి తండా సర్పంచ్ కరెంటోతు రాజు నాయక్, పీపల్ పాహాడ్ సర్పంచ్ పులంగారి నాగేశ్వరి, దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరీ, చిన్నకొండూరు సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య, మసీదుగూడెం సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి, ఏపీఎం యు యాదయ్య, సీసీలు కల్పన, నరసింహ, విమల, ఏఈఓలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, కోశాధికారి శంకరమ్మ, సంఘ బంధం కమిటీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా

## లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డి నియామకం

### హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన లోకల్ గైడ్ దినపత్రిక జర్నలిస్ట్ లు, స్టాఫ్, అడ్వర్టైజింగ్ సిబ్బంది



రంగారెడ్డి (తెలంగాణ వాణి): రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ చిలకమర్రి రామిరెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ని సోమవారం ప్రకటించింది. ఈ మేరకు సమాచార, ప్రజాసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర స్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీని ఏర్పాటు చేసి, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్ని జిల్లా కలెక్టర్ లకు ఉత్తర్వులు జారీ చేశారు. ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ప్రియాంక రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీని సోమవారం ప్రకటించారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సభ్యులుగా నియమితులయ్యారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం గ్రామానికి చెందిన లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డికి అవకాశం దక్కింది. తనకు రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా నియమితులు కావడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ప్రియాంక, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, ఏప్రిల్:20(తెలంగాణ వాణి ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి సంక్షేమ వసతి గృహాల్లో నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. అనంతరం ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే-2026 కు సంబంధించి వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల సమస్యకు పరిష్కారం

### డివిజన్ లో రోడ్డు విస్తరణకు ఊపు!



హసన్ పర్తి:ఏప్రిల్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి): హన్మకొండ నగరంలోని హసన్‌పర్తి 66వ డివిజన్ ప్రజల చిరకాల కోరిక అయిన రోడ్డు వెడల్పు, ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పెద్ద చెరువు మూల మలుపు వద్ద తరచూ చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. సుమారు రూ.1.50 కోట్ల నిధులతో చేపట్టిన ఈ పనులకు ఇటీవల ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేయగా, వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి సొమవారం సంబంధిత అధికారులతో కలిసి జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతే తమ ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. హసన్‌పర్తి పెద్ద చెరువు మలుపు వద్ద గత రెండేళ్లుగా అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని విద్యార్థులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను అత్యవసరంగా చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులను వేగంగా పూర్తి చేస్తున్నాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో ప్రయాణికులకు స్పష్టమైన దృశ్యమానత కల్పించేందుకు సెంటర్ లైటింగ్ ఎంతో కీలకమని, దీని ద్వారా ప్రమాదాల శాతం గణనీయంగా తగ్గడమే కాకుండా ప్రయాణం మరింత సురక్షితంగా మారుతుందని పేర్కొన్నారు. దశలవారీగా ప్రతి ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి పనులు కొనసాగుతాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో 66వ డివిజన్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీ పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి,స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ నాయకులు గొర్రె కిరణ్,వీసం సురేందర్ రెడ్డి,పెద్దమ్మ నరసింహరాములు,అరెల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల ఆరోగ్యం, సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

### విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతి కల్పనపై దృష్టి
### వచ్చే విద్యా సంవత్సరానికి ముందు మరమ్మతులు పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి:ఏప్రిల్,20 (తెలంగాణ వాణి ప్రతినిధి ): జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్, సందర్శించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, వంటశాలలు, నిల్వ గదులు, తరగతి గదులు, వసతి గృహాలను నిరంతరం శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు హైజీన్ ప్రమాణాలు పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.వచ్చే విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని, పోషకాహార ప్రమాణాలను పాటిస్తూ సరైన డైట్‌ను అమలు చేయాలని సూచించారు. ఆహార భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వంట ప్రక్రియలో శుభ్రత, నాణ్యతపై రాజీ పడకూడదన్నారు. చిన్నపిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించేందుకు అవుట్‌లెట్‌ను త్వరితగతిన ఏర్పాటు చేసేలా మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. ఈ సందర్భంగా 2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ పతకాలు ప్రదానం చేశారు. కలెక్టర్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నందుకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి శ్రీనాథ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐతో భాషా ప్రావీణ్యం వస్తుందా?



మదిలోని భావాన్ని వ్యక్తపరచే వాహకమే భాష. ఇది నమ్మకాలను ప్రోదిచేస్తుంది. సంస్కృతిని నిర్మిస్తుంది. చరిత్రను ఆమోదిస్తుంది. ఒక జాతికి గుర్తింపు తెచ్చిపెడుతుంది. తొలినాళ్లలో దూరంగా ఉన్నవారికి సమాచారం అందించడానికి దూతను పంపేవారు. ఆ తర్వాత ఉత్తరం వచ్చింది. దాని తర్వాత వచ్చిన ఫోన్ మాట్లాడే దూరాన్ని చెరిపేసింది. దీనికి అదనంగా మెయిల్, వాట్సాప్ వంటి సమాచార సాధనాలు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. ఇపుడు నేరుగా మాట్లాడడానికి వీడియో కాల్స్ అందుబాటులో ఉన్నాయి. అయితే, ఎన్ని సాధనాలు వచ్చినా భాష మాత్రం మారలేదు. అలానే ఉన్నది. అప్పుడు, ఇప్పుడు ఇద్దర్ని కలిపేది మాటే. సాధనాలు మారాయి. అంతే..కానీ ప్రేరణ అలానే నిలిచి ఉన్నది. కృత్రిమ మేధ ఇపుడు నేర్చుకోవడం, పని పద్ధతులను తిరగ రాస్తున్నది. ఇది గణిత సమీకరణాలను పరిష్కరిస్తున్నది. వ్యాసాలు రచిస్తున్నది. సంగీత బాణీలను కడుతున్నది. ఇలా ఎన్నో చేస్తున్నది. ఈ మేధ ట్యూటర్‌గా, అనువాదకునిగా, సహచరునిగానూ వ్యవహరిస్తున్నది. తర్కం, స్థిరవ్యవస్థలపై నిర్మితమైన లెక్కలు, ఇంజినీరింగ్ తదితర శాస్త్ర విషయాలు ఇప్పటికే ఏఐ ప్రభావంతో రూపాంతరం చెందాయి. సంక్లిష్ట సైన్స్ సూత్రాల వివరాలు ఇప్పుడు ఏఐ ద్వారా తక్షణమే పొందగలుగుతున్నాం. కథలు చెప్పగలిగేవారే ప్రపంచంలో అత్యంత శక్తిమంతులు అంటారు పెద్దలు. మాట అంత మహత్తరమైనది. భాష ఒక జాతి సంస్కృతి, భావోద్వేగాల జీవన శ్వాస. ఏఐ వ్యాకరణాన్ని, పదజాలాన్ని వివరించగలదు. కానీ హాస్యం, వ్యంగ్యం, ప్రేమలు పట్టుకోలేదు. యంత్రం సాయంతో చేసిన అనువాదం సాంకేతికంగా సరిగానే ఉండవచ్చు. అయితే దీనిలో హృదయం లోపిస్తుంది. ఎవరైనా ఒకరు 'ఐ మిస్ యు' అంటే, దానిలో భావోద్వేగం ఇమిడి ఉంటుంది. ఆ ఉద్వేగ అనుభూతి యంత్రానికి సాధ్యం కాదు కదా! టెక్నాలజీ అనువాద క్రియను చాలా సులువు చేసింది. తెలుగు ఉత్తరమో, వ్యాసమో కేవలం క్షణాల్లో తప్పులు లేకుండా ఏఐ మరో భాషలోకి అనువదిస్తుంది. అది కచ్చితంగా ఉంటుంది. కానీ పేలవం అనిపిస్తుంది. అనువాదం అంటే ఒక భాష నుంచి మరో భాషలోకి తర్జుమా మాత్రమే కాదు కదా! అనువాదం అంటే విషయంలోకి పరకాయ ప్రవేశం చేసి అందించడం. అందుకే భాష భిన్నమైనదని భాషావేత్తలు చెప్తారు. సైన్స్ ఫార్ములా తెలుసుకోవడం ఓ వియుక్త నైపుణ్యం. మాట్లాడటమే భాష. మాటలో, నవ్వులో, స్వరంలో అనేక భావాలు దాగి ఉంటాయి. ఆలోచన చెప్పడంలో పొరపడి, జాగ్రత్తగా దిద్దుకుంటాం. ఇవి అన్నీ చిన్న చిన్న విషయాలు అనిపిస్తాయి. ఇవి తీపి, చేదు అనుభూతులు కలిగిస్తాయి. మనలో విశ్వాసం పెంపొందిస్తాయి. ఒకరితో ఒకరిని కలుపుతాయి. ఎందరో గురువులను అందిస్తాయి. భాష నేర్చుకోవడంలో మెలకువలు నేర్పుతాయి. ఇది సజీవ శిక్షణ. ఆ సజీవతను ఏ యాప్, చాట్ బోట్‌లు మనకు అందించగలవు? కృత్రిమ మేధో సాధనాలు పలు రకాలుగా సాయపడతాయి. అవి పలుకుబడిని సరిచేస్తాయి. వ్యాకరణాన్ని వివరిస్తాయి. ఇంకా వ్యక్తిగతీకరించిన అభ్యాసాన్ని అందిస్తాయి. ఇవి టీచర్లకు బాగా ఉపయోగపడతాయి. పాఠ్యప్రణాళిక రాసుకోవచ్చు, విద్యార్థుల నుంచి వేగంగా అభిప్రాయాలూ సేకరించవచ్చు. ఎదుటి వ్యక్తి మాటల్లోని భావోద్వేగాన్ని అర్థం చేసుకొనే ప్రయత్నాన్ని యంత్రాలు భర్తీ చేయలేవు. భాషాపటిమ ధారాళంగా మాట్లాడటం ద్వారా రాదు. సహానుభూతి ద్వారానే వస్తుంది. సజీవ భాషలు నిరంతరం అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. యాస, మర్యాదపూర్వక సంభాషణా స్వరాలు మెల్లగా అనుభవంతో అలవడతాయి. యంత్రం వీటిని నమోదు చేయగలదు. కానీ అది మనిషి కాదు కదా! కనుక అది మన మాటల లయలో పాల్గొనలేదు. వినడం, అర్థం చేసుకోవడం, తగిన విధంగా ప్రతిస్పందించడం నిరంతర తర్ఫీదు, ఇదే నిజమైన భాషా ప్రావీణ్యత సాధనా మార్గం. గత కొన్ని దశాబ్దాలుగా పట్టణీకరణ జోరందుకున్నది. ఆంగ్ల మాధ్యమ కాన్వెంట్ చదువులు విస్తృతంగా పెరిగాయి. ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే ఇప్పుడు ఇంగ్లిష్ తప్పని సరైంది. నేడు ఏ భాషనైనా ఏఐ పరికరాల సాయంతో అనువదించడం చాలా సులువైంది. కష్టం లేకుండా చేస్తున్నది టెక్నాలజీ. ఇదే పెనుముప్పు కలిగించే అవకాశం ఉన్నది. భాష నేర్చుకోవలసిన అవసరం లేదనే భావన మనలో ఏర్పరుస్తున్నది. అందుకే టెక్నాలజీని నేర్పుగా వాడాలని భాషా శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. భాష నేర్వడం అంటే పదవినియోగం, శ్రద్ధగా వినడం, జవాబు చెప్పడం, చదవడం, రాయడం మాత్రమే కాదు, సాంస్కృతిక సందర్భం గుర్తెరగాలి. ఇది సామాజిక సంబంధాలను నిలిపే సాధనం. కానీ వ్యక్తిత్వ ఎదుగుదలకు సోపానం. నూతన ఆలోచనా ప్రపంచాలను చేరువచేసే మార్గం. భాష నెమ్మదిగా వంటబడుతుంది. ఇలా నేర్చుకోవడంలో భావోద్వేగం, మానవతలు మిళితమై ఉంటాయి. ఇదే నిజమైన భాషా పండిత్య సాధనకు సోపానం. దీర్ఘకాల ప్రయత్నంతోనే భాషా పటిమ పట్టుబడుతుంది. ఈ సాధనే భాష సజీవంగా నిలిచి వెలిగేలా చేస్తుంది. సైన్స్ ఫార్ములా తెలుసుకోవడం ఓ వియుక్త నైపుణ్యం. మాట్లాడటమే భాష. మాటలో, నవ్వులో, స్వరంలో అనేక భావాలు దాగి ఉంటాయి. ఆలోచన చెప్పడంలో పొరపడి, జాగ్రత్తగా దిద్దుకుంటాం. ఇవి అన్నీ చిన్న చిన్న విషయాలు అనిపిస్తాయి. ఇవి తీపి, చేదు అనుభూతులు కలిగిస్తాయి.

## బుగ్గారం లో బడిబాట

### వాడ వాడ కు విద్యార్థుల ర్యాలీ



జగిత్యాల /బుగ్గారం: 20 (తెలంగాణ వాణి విలేకరి )జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి, వారి ఉజ్వల భవిష్యత్ ను తీర్చిదిద్దుతాం అంటూ సోమ వారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, పూర్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని - విద్యార్థులతో ఉపాధ్యాయినీ - ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్ లు వాడవాడ కి వెళ్లి ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో ప్రధానోపాధ్యాయులు అన్నాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, శిక్షణా నైపుణ్యం తో అనుభవం గల ఉపాధ్యాయులు అనుభవం గల బోధనా టీచర్ల గూర్చి వివరించారు. బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటి ప్రతినిధులు, పూర్వ విద్యార్థి, సామాజిక కార్యకర్త, విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భైంసా అభివృద్ధికి నిధుల కోసం వినతి

నిర్మల్-భైంసా: ఏప్రిల్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి): నిర్మల్ జిల్లా భైంసా పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ భైంసా మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి ఈ రోజు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు సంబంధించి వినతి పత్రాన్ని సమర్పించారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న అవసరాల దృష్ట్యా మౌలిక వసతుల అభివృద్ధి అత్యవసరమని చైర్మన్ వివరించారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల,తాగునీటి సరఫరా,వీధి దీపాల ఏర్పాటు, పార్కులు మరియు ఇతర ప్రజా సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. వినతిపై స్పందించిన సీడీఎంఏ డైరెక్టర్ శ్రీదేవి,భైంసా పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మార్కెట్ లో మ్యాంగో హవా

రంగారెడ్డి, : పండ్లకు రారాజు అయినా మామిడి సీజన్ వచ్చింది. మార్కెట్ లో మ్యాంగో హవా మొదలైంది. హైదరాబాద్ శివారు ప్రాంతమైన బాటసింగారంలోని గడ్డి అన్నారం పండ్ల మార్కెట్కు మామిడి కాయల రాక క్రమంగా పెరుగుతూ ఉంది రాష్ట్రంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ కావడంతో రైతులు, వర్తకులు, చిరు వ్యాపారులు, వినియోగదారులతో సందడి వాతావరణం నెలకొంది. ఈ ఏడాది ధరలు కొంత ఆశాజనకంగా ఉండటంతో క్రయ, విక్రయాలు ఊపందుకుంటున్నాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మార్కెట్ లో మామిడి క్రయ విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. బాటసింగారం మార్కెట్ లో మామిడి కుప్పలతో నిండిపోయాయి. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక, తెలంగాణలోని అల్లాపూర్, గద్వాల్, రంగారెడ్డి నల్గొండ, వరంగల్, సూర్యాపేట్, మహబూబ్నగర్, తిమ్మాజీపేట్, కరీంనగర్, వికారాబాద్, అనంతపూర్, పరిగి, వనపర్తి, యాదగిరిగుట్ట, అంకిరావుపల్లి, చారకొండ తదితర ప్రాంతాల నుంచి మామిడి లోడ్లతో లారీలు, గూడ్స్ వాహనాలు, ఆటో ట్రాలీలు పండ్ల మార్కెట్ కు తరలివస్తున్నాయి. ఇప్పటివరకు సుమారు 2,48, 219 క్వింటాళ్లు దిగుమతులు ఎగుమతులు జరిగాయి. నాణ్యతనుబట్టి టన్నుకు సగటున రూ.30 వేల నుంచి రూ.40 వేల ధర పలు కుతోంది. మంచి రకాలకు క్వింటా 1 లక్ష పలుకుతుంది. మార్కెట్ కు వచ్చిన మామిడిని రాజస్థాన్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, హర్యానా తదితర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తున్నారు. బాటసింగారంలోని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కు ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బెనిషాన్, తోతా పూరి, హిమాయత్, నాతి, పెద్ద రసాలు, చిన్న రసాలు, సుందరి, మల్లిక, కేసరి, దాసేరి, అప్పుసా తదితర రకాల మామిడి పండ్లు దిగుమతి అవుతున్నట్లు అధికారులు తెలిపారు. వీటిల్లో అత్య ధిక ధర హిమాయత్ రకం కిలో రూ.200 ధర పలు కుతుండగా, అత్యల్పంగా నాటి రకం కిలో రూ.8-14 ధర పలుకుతోంది. వీటిలో చెట్టుపైనే కవర్ కట్టిన పండ్లకు అధిక డిమాండ్ ఉండడంతో పాటు ధర కూడా



టన్నుకు రూ. లక్ష వరకు పలుకు తోందని అధికారులు పేర్కొంటున్నారు. మార్కెట్ లో క్రయవిక్రయాలు సజావుగా సాగే విధంగా, ఎలాంటి ఇబ్బందులకు లేకుండా ఏర్పాట్లు చేశాం. మార్కెట్ ప్రాంగణంలో మామిడి పండ్లతో వచ్చే వాహనాలు సాఫీగా రాక పోకలు సాగించేలా అంతర్గత రోడ్లు నిర్మించాం. మార్కెట్ లో రైతులు, వ్యాపారులు దాహం తీర్చుకునేందుకు చల్లటి తాగునీటి యంత్రాలు ఏర్పాట్లు చేశాం.మామిడిని ప్యాకింగ్ చేసే క్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు అనుమతులు ఇచ్చిన ప్రకారమే ఇథలిన్ ప్యాకెట్లను మోతాదులో వాడే విధంగా వ్యాపారులకు సూచనలు చేశాం. నిబంధనలను అతిక్రమిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు..

## కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్, ఏప్రిల్:20(తెలంగాణ వాణి ప్రతినిధి): నిర్మల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో (వార్డు నెంబర్ 13) రూ. 5 లక్షల ఎంపీలాడ్స్ నిధుల ద్వారా కామన్ కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, స్థానిక కౌన్సిలర్ ధర్మాజీ గారి రమ్య ఈశ్వర్, పట్టణ కౌన్సిలర్లు సాధం అరవింద్, గంజి రాజు, శ్రీరామోజీ నరేష్, పట్టణ బీజేపీ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేపీ నాయకులు మెడిసెమ్మ రాజు, ఒడ్నాల రాజు, తో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# అమరనాథ్ రిజిస్ట్రేషన్ షురూ...

శ్రీనగర్,:దేశంలోని అత్యంత ముఖ్యమైన మతపరమైన యాత్రలలో ఒకటైన పవిత్ర అమర్‌నాథ్ యాత్ర 2026 కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏప్రిల్ 15న ప్రారంభమైంది. ఈ సంవత్సరం ఈ యాత్ర జూలై 3న ప్రారంభమై ఆగస్టు 28 వరకు 57 రోజుల పాటు కొనసాగుతుంది. యాత్ర విజయవంతంగా, సురక్షితంగా జరిగేలా చూసేందుకు, ఈసారి అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు పలు ముఖ్యమైన ఏర్పాట్లు, మార్గదర్శకాలను జారీ చేసింది. రిజిస్ట్రేషన్ జరిగిన మొదటి రోజే బ్యాంకుల వద్ద పొడవైన క్యూలు కనిపించాయి.ప్రతి సంవత్సరం లక్షలాదిభక్తులు శివ దర్శనం కోసం ఈ కఠినమైన పర్వత యాత్రను చేపడతారు. దీని ఫలితంగా, అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను తప్పనిసరి చేయడంతో పాటు, భద్రత, ఆరోగ్య చర్యలను మరింత కఠినతరం చేశారు. ఈసారి అమర్‌నాథ్ యాత్ర కోసం రెండు సాంప్రదాయ మార్గాలను ఏర్పాటు చేశారు.

మొదటి మార్గం: 48 కిలోమీటర్ల పొడవైన నున్వాన్-పహల్గామ్ మార్గం, ఇది పహల్గామ్ గుండా వెళుతుంది. ఈ మార్గం పొడవైనప్పటికీ, ఎత్తు క్రమంగా పెరుగుతూ ఉంటుంది, కాబట్టి దీనిని సాంప్రదాయమైనదిగా, సాపేక్షంగా సురక్షితమైనదిగా పరిగణిస్తారు.

రెండవ మార్గం : దగ్గరి దారి అయినప్పటికీ కష్టతరమైన 14-కిలోమీటర్ల బాల్టాల్ మార్గం, ఇది బాల్టాల్ వద్ద ప్రారంభమవుతుంది. ఈ మార్గం తక్కువ ప్రయాణ సమయాన్ని అందిస్తుంది, కానీ ఇందులో నిటారుగా ఉండే ఎత్తులు , అధిక ప్రమాదం ఉంటాయి.

ఆన్‌లైన్ - ఆఫ్‌లైన్ ఎంపికలు రెండూ అందుబాటులో ఉన్నాయి



భక్తులు అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు అధికారిక వెబ్‌సైట్ , మొబైల్ యాప్ ద్వారా ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా 550కి పైగా బ్యాంకు శాఖల ద్వారా ఆఫ్‌లైన్ నమోదు సౌకర్యం కూడా అందుబాటులో ఉంది.ఈ బ్యాంకులలో స్టేట్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, యెస్ బ్యాంక్ , జమ్మూ అండ్ కాశ్మీర్ బ్యాంక్ ఉన్నాయి. యాత్రలో పాల్గొనడానికి తప్పనిసరి ఆరోగ్య ధృవీకరణ పత్రం (సిహెచ్‌సి) అవసరం. ఈ ధృవీకరణ పత్రాన్ని అధీకృత వైద్యుడు ఏప్రిల్ 8, 2026న లేదా ఆ తర్వాత జారీ చేయాలి. ఈ కష్టతరమైన ఎత్తైన మార్గంలో ఉన్న ఆరోగ్య ప్రమాదాల దృష్ట్యా ఈ చర్య చాలా అవసరమని నిర్వాహకులు భావిస్తున్నారు. ఇది కాకుండా, ప్రయాణికుల స్థానాన్ని గుర్తించడం ద్వారా వారి భద్రతను నిర్ధారించేందుకు, ప్రతి ప్రయాణికుడికి ఖీఈఎఅ కార్డును కూడా తప్పనిసరి చేశారు.

# ప్రాణాలు తీస్తున్న స్లీపర్ బస్సులు

హైదరాబాద్, : హైదరాబాద్ మహానగరంలో నడి రోడ్డుపై స్లీపర్ బస్ తగలబడిపోయింది. ప్రయాణికులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉంటే కూకట్‌పల్లి- కేపీహెచ్‌బీ రహదారిపై ఈ దుర్ఘటన జరిగింది. ఇది ప్రయాణికులను, స్థానికులను భయాందోళనలకు గురి చేసింది. ఈ ఘటన కేవలం ఒక ప్రమాదంగానే కాకుండా దేశంలో నడుస్తున్న స్లీపర్ బస్‌ల భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. శుక్రవారం రాత్రి మియాపూర్ నుంచి పాలకొల్లుకు బయల్దేరిన శ్రీ దుర్గా మహేశ్వరి ట్రావెల్స్ కు చెందిన ఏసీ స్లీపర్ బస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కేపీహెచ్‌బీ పరిధిలోని పద్మావతీ ప్లాజా బస్ స్టాప్, మెట్రో పిల్లర్ 734 సమీపంలోకి రాగానే బస్ డ్రైవర్ క్యాబిన్ నుంచి దట్టమైన పొగలు రావడం గమనించాడు. వెంటనే డ్రైవర్, సహాయకుడు అప్రమత్తమయ్యారు. బస్‌ను పక్కకు నిలిపివేసి అందులోని 18 మంది ప్రయాణికులను వెంటనే కిందకు దించేశారు. ప్రయాణికులు కిందకు దిగిన కొద్ది నిమిషాల్లోనే మంటలు బస్ అంతటా వ్యాపించి, వాహనం పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేసినప్పటికీ బస్ పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినప్పటికీ బస్ అస్తిపంజరంలా మారిపోయింది. ప్రాథమిక సమాచారం మేరకు ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ లేదా ఏసీ యూనిట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలే ఈ ప్రమాదానికి కారణమని అధికారులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా స్లీపర్ బస్‌ల డిజైన్‌పై తీవ్ర విమర్శలు ఉన్నాయి. వీటిని కొన్ని దేశాలు డెత్ బస్‌లుగా అభివర్ణిస్తారు. స్లీపర్ బస్సుల్లో బెర్త్‌ల మధ్య ఉండే గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉంటాయి. ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులు త్వరగా బయటకు రావడానికి వీలుపడదు. సాధారణ బస్సులతో పోలిస్తే స్లీపర్ బస్సుల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లుఅందుబాటులో ఉండం తక్కువ. పైగా ఉన్న ఎగ్జిట్‌లు కూడా బెర్త్‌ల వల్ల మూసుకుపోయే అవకాశం ఉంది. కూకట్‌పల్లి ఘటనలో డ్రైవర్ అప్రమత్తమవ్వడం, ప్రయాణికులు మెళకువగా ఉండటం వల్ల పెను ప్రమాదం తప్పింది. కాని గతంలో జరిగిన ప్రమాదాలు చూస్తే ప్రయాణికులు గాఢ నిద్రలో ఉండటం వల్ల ఏదైనా జరిగితే వెంటనే స్పందించే సమయం చాలా తక్కువగా ఉంటుంది. పై బెర్త్‌ల నుంచి కిందకు దిగి బయటకు రావడం అత్యవసర సమయంలో కష్టమవుతుంది. భారత్‌లో స్లీపర్ బస్సులు విరివిగా వాడుకలో ఉన్నప్పటికీ అనేక అభివృద్ధి చెందిన దేశాలు వీటిని నిషేధించాయి. చైనా ప్రభుత్వం వీటిని 2012లోనే నిషేధించింది. ఉత్పత్తి, రిజిస్ట్రేషన్లపై పూర్తిగా బ్యాన్ వేశారు. 2012, 2011లో జరిగిన ఘోర ప్రమాదాల్లో దాదాపు 77 మంది చనిపోయారు. దీంతో చైనా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జర్మనీలో కూడా 2006 నుంచి స్లీప్ కోచ్‌లను నిషేధించారు. బస్ కదులుతున్నప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అక్కడి రూల్. అయితే స్లీపర్ పొజిషన్‌లో అది వీలుపడదని తేలడంతో బ్యాన్ వేశారు యూకేలో 2000 నుంచి నిషేధం ఉంది. కేవలం కొన్ని ప్రత్యేక టూరిస్ట్ కోచ్‌లకు మాత్రమే పరిమిత అనుమతి ఉంది. వియత్నాంలో పూర్తిగా నిషేధం లేకపోయినా కొండ



ప్రాంతాల్లో, కొన్నిప్రధాన హైవేలపై స్లీపర్ బస్‌ల రాకపోకలపై కఠిన ఆంక్షలు విధించారు. భారత్‌లో చాలాప్రాంతాల్లో స్లీపర్ బస్‌లు ప్రమాదాల బారిన పడుతున్నాయి. రోజూ ఏదో ప్రాంతంలో స్లీపర్ బస్‌లు ప్రమాదానికి గురి అవుతున్న వార్తలు చూస్తున్నాం. మేజర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు అధికారులు, ప్రభుత్వాలు హడావిడి చేయడమే తప్ప వాటిపై సీరియస్‌గా చర్యలు తీసుకున్న ఒక్క ఘటన కూడా లేదు. దీంతో ఉల్లంఘనలు,ప్రమాదాలుసర్వసాధారణమైపోయాయి. పీహెచ్‌బీ ఘటనలో 18 మంది ప్రాణాలతో బయటపడటం కేవలం డ్రైవర్ సమయస్ఫూర్తి వల్ల జరిగిన అదృష్టం మాత్రమే. కానీ ప్రతి సారీ అదృష్టం తోడు ఉండకపోవచ్చు. అందుకే ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకొని సరైన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# జీవన సాదృశ్యాలు జయంతి కథలు



ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన రచయిత్రి-కవయిత్రి వాసరచెట్ల జయంతి సమాజంలోని సమస్యలపై స్పందిస్తూ తన సంఘర్షణ, ఆర్ద్రత, అందోళన, ఆలోచన, ప్రతిఘటనను సాంద్రంగా వినిపిస్తూ..'నేలవిమానం', 'తురాయిపూలు' శీర్షికలతో రెండు కవితా సంపుటాల్ని వెలువరించి, కవయిత్రిగా తన తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. శర్వమ్మ పేరు-ప్రాధాన్యత: రచయిత్రిగా ఆవిష్కరించిన తొలికథల సంపుటి 'శర్వమ్మ మరణం' తోపాటు మొత్తం 19 కథలు ఉన్నాయి. ప్రతి కథ ఒక జీవితమే. జీవితాల్లోంచి పుట్టుకొచ్చినదే! రచయిత్రి తన అనుభవంలో చూసిన, విన్న, అంశాలనే తన కథలకు ఇతివృత్తాలుగా చేసుకుని, కొంత కల్పన జోడించి సగటు సజీవ జీవన చిత్రాలను తనదైన శైలిలో చిత్రిస్తూ వచ్చారు. ప్రముఖ కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్, ప్రముఖ రచయిత్రి శీలా సుభద్రాదేవి ఈ కథలకు ప్రామాణికమైన ముందు మాటలు అందించారు. మ్యారేజి బ్యూరోల్లో కొందరు అబ్బాయిలు తప్పుడు వివరాలు ఇచ్చి, అమ్మాయిల జీవితాలతో ఆడుకునే పరిస్థితుల్ని 'తూరుపు సిందూరం' కథ కండ్లకు కట్టినట్టుగా చూపెట్టారు. కథలో కథానాయిక మోసాన్ని ధైర్యంగా జయించి ఆత్మవిశ్వాసంతో నిలబడుతుంది. ఆర్థిక బలహీనులు ఆత్మీయులు అయినప్పటికీ వారి స్వేచ్ఛను, స్వతంత్రాన్ని హరిస్తూ... వాళ్ల బతుకుల్ని ఎదుటివాళ్లు ఏవిధంగా కబ్జా చేస్తుంటారో 'ఒక చేతివేళ్లు' కథలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆర్తి లోంచి, ఆవేదన లోంచి, మేలుకుని..కోలుకుని.. ఆత్మవిశ్వాసం వైపుగా ప్రయాణించిన కథ 'కొడిగట్టిన దీపం'. తోడు వీడి వెళ్లాక కథలో భర్తను కోల్పోయిన ఒక స్త్రీ, తనదైన ఆత్మవిశ్వాసంతో కొత్త జీవితం ప్రారంభించి, భర్త కలల్ని నెరవేర్చిన తీరు కనిపిస్తుంది. బాధ్యత లేని సంతానానికి గుణపాఠం నేర్పుతూ ఆస్తిని చట్టబద్ధంగా అనాథలకు రాసిచ్చిన కథ 'శర్వమ్మ మరణం'. శర్వమ్మ వీలునామా/ శర్వమ్మ నిర్ణయం వంటి పేర్లు కూడా ఈ కథకు సరిపోతాయి. కానీ 'శర్వమ్మ మరణం' పేరే సరైనది. ఆమె చావు కోసం ఎదురుచూస్తూ... ఆమెను శారీరకంగా, మానసికంగా హింసించిన కుటుంబ సభ్యులకు, ఆమె మరణం తర్వాత ఎదురయ్యే కోలుకోలేని దెబ్బ... ఆస్తి దక్కకుండా పోవడం. ఆమె చావు కోసం ఎదురుచూసిన వాళ్లే జీవచ్ఛవాలు అయిపోతారు. ప్రాంక్ వీడియోలు, ప్రాంక్ కాల్స్ వల్ల బలహీన మనస్కులకు ఎదురయ్యే ప్రమాదం గురించిన హెచ్చరించిన కథ-వినదగునెవ్వరు చెప్పిన. 'కొత్తతరం' కథ ఒక చైతన్య ప్రవంతి. ఈ కథలో రేవతి అనే గ్రామీణ బాలిక తన టీచర్ ద్వారా ప్లాస్టిక్‌కు బదులుగా జనపనార బ్యాగులు వాడొచ్చని తెలుసుకోవడం, ప్రకృతి పర్యావరణ సందేశాన్ని వ్యాపింపజేయడం ఇందులో కథాంశం. ఫలితంగా అమ్మాయి నివసించే పాలమూరు జిల్లాలో ఉన్న 'సిద్దాయిపల్లె' గ్రామం పేరు హైదరాబాద్‌లో మార్మోగుతుంది. ఇంకా 'ఎండమావి', 'తండ్రి ఋణం', 'సంభవామి యుగేయుగే', 'దిగ్బంధనం' వంటి మనసుకు హత్తుకునే, ఆలోచింపజేసే కథలు ఈ సంకలనంలో ఉన్నాయి. జయంతి కథల్లో సమస్త జీవన విలువలు కనిపిస్తున్నప్పటికీ, పాత్రలన్నీ మన ఇరుగుపొరుగు వ్యక్తులుగా మనసుకు పరిచయం అవుతున్నప్పటికీ కథల్లో పాలమూరు ప్రాంతీయ జీవన విధానానికి పెద్దపీట వేశారు. అలాగే కథా సందర్భాన్ని అనుసరించి కులాలు-కులవృత్తుల్ని కూడా ప్రవేశపెట్టారు. రచయిత్రిగా జయంతి వాసరచెట్ల పాఠకుల హృదయానికి చేరువయ్యే కథల్ని సృజించారు. ఇందులో కొన్ని కథలు కథ ముగిసిన తర్వాత కూడా మనసును వెంటాడుతాయి. రాసిన ప్రతి కథలో ఒక అర్థాన్ని లేదా ఒక సందేశాన్ని లేదా ఒక పరమార్థాన్ని అందించిన జయంతి రచయిత్రిగా ఈ కథల ద్వారా తన పరిపూర్ణత ప్రదర్శించారని చెప్పవచ్చు. అందరూ తప్పకుండా పుస్తకం కొని చదవాల్సిన కథలు ఇవి. ప్రతులకు: వాసరచెట్ల జయంతి (9985525355).

## బాధితులకు సత్వర న్యాయం

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల: ఏప్రిల్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి): ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆరుగురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# రక్తసంబంధం వర్సెస్ రాజకీయ పంతం

హైదరాబాద్, : రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రాంతీయ రాజకీయాలు ఇప్పుడు ఒకే రకమైన వారసత్వ యుద్ధం చుట్టూ తిరుగుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నా.. అగ్రనేతల కుటుంబాల్లోని అన్నాచెల్లెళ్ల మధ్య తలెత్తిన విభేదాలు పార్టీల ఉనికిని, ఉమ్మడి ఓటు బ్యాంకును ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ , తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి ఎదుర్కొంటున్న ఈ చిత్రమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను పరిష్కారం చేసుకోవడం వారి వల్ల కావడం లేదు. తెలుగు రాజకీయాల్లో వైఎస్సార్, కేసీఆర్ కుటుంబాలకు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్న వెన్నంటి నిలిచిన చెల్లెళ్లు, ఇప్పుడు అదే అన్నలకు రాజకీయంగా సవాల్ విసురుతున్నారు. ఏపీలో వైఎస్ జగన్ జైలులో ఉన్నప్పుడు షర్మిల పాదయాత్ర చేసి పార్టీని కాపాడితే, తెలంగాణలో ఉద్యమ సమయంలో కవిత సాంస్కృతిక సారథిగా నిలిచారు. అయితే, నేడు ఏపీలో జగన్-షర్మిల మధ్య ఆస్తుల గొడవలు, రాజకీయ విభేదాలు బహిరంగమై కోర్టుల వరకు వెళ్లగా.. తెలంగాణలో కేటీఆర్-కవిత మధ్య ఆధిపత్య పోరు .. కవిత సొంత పార్టీ దిశగా వెళ్లింది. వైసీపీలో జగన్, షర్మిల మధ్య పోరు కేవలం రాజకీయమైంది మాత్రమే కాదు, కుటుంబ ఆస్తుల పంపకాల్లో తలెత్తిన విభేదాలు కూడా దీనికి ఆజ్యం పోశాయి. తల్లి విజయమ్మ కూడా షర్మిల పక్షాన నిలబడటం పార్టీ కేడర్‌లో అయోమయాన్ని సృష్టించింది. అటు బీఆర్‌ఎస్‌లోనూ కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్న ప్రచారం జరిగిన ప్రతిసారీ కవిత వర్గం అసంతృప్తి వ్యక్తం చేయడం, తాజాగా ఆమె కొత్త పార్టీ పెట్టబోతూండటం పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. కుటుంబ సభ్యుల మధ్య ఉండే రహస్యాలు, లోపాలు రాజకీయ ప్రత్యర్థులకు బలమైన అస్త్రాలుగా మారుతున్నాయి. ఏపీలో షర్మిల చేసే విమర్శలను టీడీపీ, జనసేన తమకు అనుకూలంగా మలుచుకుంటుంటే.. తెలంగాణలో కవిత అరెస్ట్ లేదా ఆమెపై వచ్చే ఆరోపణలను కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్ , ప్రస్తుత పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి వాడుకుంటున్నాయి. "ఇంటిని చక్కదిద్దుకోలేని వారు రాష్ట్రాన్ని ఏం చక్కదిద్దుతారు అనే విమర్శలను ఈ రెండు పార్టీలు ఎదుర్కోవాల్సి వస్తోంది.ప్రాంతీయ పార్టీలు ప్రధానంగా ఒక బలమైన నాయకుడి చుట్టూ, ఆ కుటుంబం చుట్టూ కేంద్రీకృతమై ఉంటాయి. అన్నాచెల్లెళ్లు విడిపోవడం వల్ల ఆ కుటుంబానికి ఉన్న సింపతీ ఓటు బ్యాంకు రెండుగా చీలిపోతుంది. ఏపీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు జగన్, షర్మిల మధ్య నలిగిపోతుంటే.. తెలంగాణలో కేసీఆర్ వారసులుగా కేటీఆర్, కవితలో ఎవరిని నమ్మాలో తెలియక కేడర్ నిరాశలో ఉంది. ఈ చీలిక అంతిమంగా అధికార పక్షాలకు వరంగా మారుతోంది. నేతల మధ్య గొడవలు కేవలం పైస్థాయిలోనే ఉండవు, అవి గ్రామ స్థాయి కార్యకర్తల వరకు చేరుతాయి. వారసత్వ పోరు ఎప్పుడూ ప్రాంతీయ పార్టీల బలహీనతకే దారితీసింది. అన్నాచెల్లెళ్ల ఈ సవాళ్లు సద్దుమణగకపోతే.. రెండు రాష్ట్రాల్లోనూ బీఆర్‌ఎస్, వైసీపీలు తమ ఉనికిని కాపాడుకోవడం కష్టతరమే. కుటుంబాల్లోని చిచ్చు.. రాజకీయంగా ప్రత్యర్థులకు పెరటిలో పండగలా మారుతుందనడంలో సందేహం లేదు.

# బ్రాహ్మణుల్లోనే కులాంతర వివాహాలు



హైదరాబాద్, : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటి సర్వే(సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే-2024)లో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. కులాంతర వివాహాలు ఎక్కువగా చేసిన కుటుంబాలలో బ్రాహ్మణులు అత్యధికంగా ఉన్నారని తేలింది. ఆ తర్వాత బీసీ/ఎస్సీ క్రైస్తవులు, రాజులు ఉన్నారు.కాపులు, బ్రాహ్మణులతోపాటు బీసీ-ఏలు కూడా కులాంతర వివాహాలలో ఎక్కువ వాటాతో ఉన్నారు. ఏదేమైనప్పటికీ.. వెలమ, రెడ్డి వంటి అగ్రవర్ణాలు కులాంతర వివాహాల రేటును చాలా తక్కువగా కలిగి ఉన్నాయి. ఇది రాష్ట్ర సగటు కంటే చాలా తక్కువగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ (ఐఈడబ్ల్యూజీ) తెలిపింది. కులాంతర వివాహాలు సామాజిక అడ్డంకులను బలహీనపరుస్తాయి. పెరుగుతున్న సామాజిక చలనశీలతను సూచిస్తాయి, ముఖ్యంగా వ్యక్తిగత ఏజెన్సీ పరంగా, మహిళలు తమ భాగస్వాములను ఎన్నుకోవడంలో ఎక్కువ స్వేచ్ఛను ఉపయోగిస్తున్నారు.కులాంతర వివాహాలతో బ్రాహ్మణులు అత్యధికంగా (12 శాతం), బీసీ-సీ, ఎస్సీ క్రైస్తవులు (9.9 శాతం), రాజులు (8.7 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అగ్రవర్ణాల్లో వధువుల కొరతతోనే కులాంతర వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిసింది. కులాంతర వివాహాల ప్రాబల్యం సమాజం గురించి కూడా చర్చకు దారితీస్తోంది. అధిక పట్టణీకరణ, విద్య కూడా కులాంతర వివాహాలు చేసుకోవడానికి ఓ కారణంగా ఉన్నాయి.కులాంతర వివాహాలకు ఒక ముఖ్యమైన అంశం పట్టణ నివాసం కావచ్చు అని నిపుణులు చెబుతున్నారు. 90 శాతం మంది బ్రాహ్మణులు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వెల్లడైంది. దీంతో వివాహంలో కుల అడ్డంకులను పెద్దగా పట్టించుకోవడం లేదు. మరోవైపు ఎస్టీ కోలాం(2.6 శాతం), బీసీ-డీ మాలి (2.6 శాతం), ఎస్టీ గోండులు (2.8 శాతం) వంటి కులాలు కులాంతర వివాహాలలో అతి తక్కువ వాటా కలిగి ఉన్నాయి. అయితే దీనికి కూడా పలు కారణాలు ఉన్నాయి. అందుకే కులాంతర వివాహాలకు సంబంధించి వీరు ప్రభావితం అవుతున్నారు. భౌగోళికంగా ఒంటరితనం, పట్టణాలకు దూరంగా ఉండటం, సాంప్రదాయ నిబంధనలకు కట్టుబడి ఉండటం దీనికి కారణమని తెలిపింది. రెడ్డీలు, వెలామాలతో సహా భూ యాజమాన్యంలోని ఫార్వర్డ్ కులాల మధ్య కులాంతర వివాహాల తక్కువగానే జరుగుతున్నాయి. ఆర్థిక పురోగతి, పట్టణీకరణ కొంతమందికి వివాహంలో కుల అడ్డంకులను తొలగిస్తున్నాయి. అయితే కొన్ని కులాల్లో లోతుగా పాతుకుపోయిన ఆలోచనలు, ఇతర కారణాలతో కులాంతర వివాహాలు చేసుకోవడం లేదు. 2024-25లో తెలంగాణ సామాజిక-ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల (ఎస్ఈఈపీసీ) సర్వే-2024 నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 15న ఈ నివేదికలను పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేసింది

# మహామాయా బండారం బహిర్గతం

**ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం, గృహిణిపై వేధింపులు**

**వాట్సాప్‌లో ఫోటోలు, మెసేజ్లు**

**ఎఫ్ఐఆర్ ఉన్నా చర్యలు లేవు**

**పోలీస్ పరిచయాలు ఉన్నాయంటూ రివర్స్ లో బెదిరింపులు**

**బాధితురాలికి అండగా యూత్ ఫోరమ్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్**

కొత్తగూడెం/ హైదరాబాద్ (తెలంగాణ వాణ హైదరాబాద్ లో నివాసం ఉంటున్న గోపి కృష్ణ అనే వ్యక్తి ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందడమే కాకుండా, ఓ గృహిణిని లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. సదరు వ్యక్తి ఇంజనీరింగ్‌లో అన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయినప్పటికీ నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగం చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇంకొంత మందికి ఇలానే ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బాధిత గృహిణితో పరిచయం పెంచుకుని, తరువాత ఆమెను మానసికంగా వేధించడం ప్రారంభించాడు. ఇంటికి వచ్చి ఆమె భర్త లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపణలు ఉన్నాయి. వాట్సాప్ ద్వారా ఫోటోలు పంపిస్తూ, మెసేజ్లు చేస్తూ వేధింపులు కొనసాగించాడని, ఇంతటితో ఆగకుండా బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులకు మహిళకు సంబంధించిన మార్ఫింగ్ ఫోటోలు, మార్పులు చేసిన మెసేజ్లు పంపిస్తూ పరువు నష్టం కలిగించగా బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నంబర్ 339/2026తేదీ 09-04-2026 నమోదు అయింది. అయినప్పటికీ ఇప్పటివరకు గోపి కృష్ణ పై ఎలాంటి విచారణ జరగకపోవడమే కాకుండా, చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గోపి కృష్ణ తనకు పోలీస్ వ్యవస్థలో పరిచయాలు ఉన్నాయని చెప్పి, "ఎవరూ ఏం చేయలేరు" అంటూ బాధితురాలిని బెదిరిస్తున్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన యూత్ ఫోరమ్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్ ప్రతినిధి పి.బేబీ, ఫేక్ సర్టిఫికెట్ల ర్యాకెట్‌ను పూర్తిగా వెలికితీసి, గోపి కృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అలాగే బాధిత గృహిణికి తక్షణ న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరారు.

# పోషణ పక్వాడ లో అంగన్వాడీ ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే



రాయికల్: ఏప్రిల్ 20(తెలంగాణ వాణి):ఐ సిడి ఎస్ జగిత్యాల ప్రాజెక్టు రాయికల్ మండలం అల్లీపూర్ సెక్టార్ లోని కుమ్మరిపల్లి గ్రామ పంచాయతీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో సర్పంచ్ అధ్యక్షతన, సి డి పి ఓ ఆధ్వర్యంలో 8వ పోషణ్ పక్వాడలో అంగన్వాడి ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిరహించడం జరిగింది.సి డి పి ఓ మమత మాట్లాడుతూ 2018 లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పోషణ పక్వాడ ప్రోగ్రాం భారతదేశ జనాభా ఆరోగ్యమే లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది. విహెచ్ఎస్ఎన్డి(విలేజ్ హెల్త్,శానిటేషన్ న్యూట్రిషన్ డే)లో పిల్లలు బరువులు ఎత్తులు చూసి లోప పోషణ,అతి తీవ్ర లోప పోషణ గురించి తెలపడం జరిగింది.పిల్లల ఆరోగ్యం మరియు మెదడు ఎదుగుదల చాలా కీలకం.పోషకాహార అలవాట్లలో మార్పు తీసుకురావడానికి సమతుల్య ఆహారం వివిధ రకాల పోషకాలు కలిగిన తరచూ చిన్న భోజనాలు,2-3 గంటలకు ఒకసారి చిన్న భోజనాలు ఇవ్వడం.ఇది శక్తి స్థాయిలను నిర్వహించడానికి మరియు పెరుగుదలకు సహాయపడుతుంది.నీటి సమతుల్యత కొరకు, తరచూ నీరు, పాల,మరియు పండ్లరసాలుఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా 0-6 సంii పిల్లల తో బొమ్మల తయారీ ఇసుకతో ఆటలు ఇలాంటి స్వేచ్ఛయుత ఆటల వలన శారీరక ఆరోగ్యం,మెదడు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 3-6 సంii, పిల్లలకు వారి అభివృద్ధి నివేదికలు గుర్తించి స్టార్స్ ఇచ్చి ప్రతి ఇయర్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తామన్నారు.ఇది తల్లి తండ్రుల సమక్షంలో పిల్లలు నేర్చుకున్న వాటితో ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోషకాల గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.తర్వాత పిల్లలతోగ్రాడ్యుయేషన్ డే,అన్న ప్రసన్న చేసి గుడ్లు,బా లమృతంటీ హెచ్ ఆర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీయుత సర్పంచ్ గుమ్మడి సంతోష్,ఉప సర్పంచ్ కోడిమ్యాల శేఖర్,సూపర్వైజర్ రాధ,ఏ ఎన్ ఎం ప్రశాంతి,పంచాయతీ సెక్రటరీ కె. రాజేష్,కరోబార్ రాజేందర్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి,ఆశ వర్కర్ సుష్మ,రజిత అంగన్వాడీ టీచర్స్ పద్మావతి,వనిత, తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో డీసీసీ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన అడుగు



(హసన్ పర్తి, ఏప్రిల్ 20 తెలంగాణ వాణి ప్రతినిధి): సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని పి.ఏ.సి.ఎస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంక్ బ్రాంచ్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేకేఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ వాజ్పేయి,ఎంపీ శ్రీమతి కడియం కావ్య కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ నూతన బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రైతులు,మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు,చిన్న వ్యాపారులు సులభంగా రుణాలు, డిపాజిట్ సేవలు,ఇతర ఆర్థిక సౌకర్యాలను పొందేందుకు ఈ బ్రాంచ్‌ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డీసీసీ బ్యాంకులు ప్రధాన వనరులుగా పనిచేస్తాయని,రైతులు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని తమ వ్యవసాయ,ఉపాధి కార్యకలాపాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో వజీర్ సుల్తాన్, పిఏసిఎస్ ఇంచార్జ్ జగన్మోహన్ రావు, డిసిసిబి డి డి రవీందర్,ఏవో అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్,వీసం సురేందర్ రెడ్డి ఆరెల్లి వెంకట స్వామి, పెద్దమ్మ నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ (తెలంగాణ వాణి ప్రతినిధి) నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వివిధ మండలాల్లోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లగృహప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్, నిజాంపేట్, కల్హేర్, మండలాల్లోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిజాంపేట్ మండల పరిధిలోని నాగ్ధర్ గ్రామానికి చెందిన వందన - రవీందర్ దంపతుల నూతన గృహ ప్రవేశానికి హాజరై అలాగే కల్హేర్ మండలం పరిధిలోని మహదేవ్ పల్లి గ్రామానికి చెందిన రుక్మిణి లింగయ్య ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల పథకం అండగా ఉంటుందని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్ లో సెంట్రల్ రికార్డ్ రూమ్ ప్రారంభించిన..

# జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి బ్యూరో (తెలంగాణ వాణి): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంట్రల్ రికార్డ్ రూమ్' ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయమునకు చెందిన పాత రికార్డులను ఒకే చోట భద్రపరచడం, రికార్డుల ప్రక్షాళన చేయడం, అలాగే డిజిటలైజేషన్ ద్వారా రికార్డులను సులభంగా గుర్తించి వినియోగించుకునేలా ఆధునిక సదుపాయాలను ఈ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సెంట్రల్ రికార్డ్ రూమ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అవసరమైన పత్రాలను వేగంగా అందుబాటులోకి తేవడం, పాత రికార్డుల భద్రతను నిర్ధారించడం మరియు డిజిటల్ విధానాల ద్వారా పారదర్శకతను పెంపొందించడం అని కలెక్టర్ తెలిపారు. రికార్డుల డిజిటలైజేషన్ వల్ల సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు, భవిష్యత్‌లో ఈ-ఆఫీస్ విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ సూపర్డెంట్లు , ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆలయానికి రెండు లక్షల రూపాయల విరాళం అందించిన

# తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్ చెరు (తెలంగాణ వాణి రిపోర్టర్): పట్టణం లోని సాయి గణేష్ కాలనీలో నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ, పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయలు విరాళం పటాన్ చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అందజేశారు. జెపి కాలనీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి పటాన్ చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ 2 లక్షల రూపాయల విరాళం అంద జేశారు. ఆయన తోపాటు నందన్ రతన్ ప్రైడ్ కాలనీ వాసి వెంకటరమణ తన వంతు సాయంగా 50 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ సాయి గణేష్ నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి తనవంతు సాయంగా 2 లక్షల రూపాయల విరాళం అందజేయడం జరిగిందని తెలియజేశారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఎన్నో ఆలయాల నిర్మాణాలకు విరాళం అంద జేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి దేవాలయాల నిర్మాణం కొరకు ముందుకు



రావాలని మెట్టు కుమార్ యాదవ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాంరెడ్డి గౌరెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నాగం శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ కాటం నరేష్ గౌడ్, కోశాధికారి నాగార్జున రెడ్డి, సునీల్ కోడలి, బండ్ల గూడ టౌన్ ప్రెసిడెంట్ భరత్, వార్డ్ కమిటీ మెంబర్ నవీన్ రెడ్డి, బి ఏస్ పి శంకర్, రవీంద్ర చారి, గొల్ల కృష్ణ యాదవ్, మెట్టు ఎల్లేష్, కార్ రాజు, అజ్మత్ అజ్జు, కళ్యాణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల: ఏప్రిల్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వారం వెల్ఫేర్ వీక్ మొదటి రోజులో భాగంగా గొల్లపల్లి మండలంలోని మహాత్మ జ్యోతి పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సక్రమంగా, సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ, కిచెన్ షెడ్ విధానాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వారికి అందించే భోజనం నాణ్యంగా, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. వంటశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సంక్షేమ పాఠశాలల్లో మెనూ సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, శుభ్రమైన వాతావరణంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము, బి సి సంక్షేమాధికారి సునీత, తహసీల్దార్, ఎంపిడివో, మండల విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో మెరుగైన నైపుణ్యం లక్ష్యంగా..

# విద్య బోధన సాగాలి

**సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా కొనసాగించాలి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ (తెలంగాణ వాణి ప్రతినిధి): ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల నైపుణ్యాలు పెరిగేలా విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా, సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గ్రామంలో గల ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. స్టోర్ రూమ్ తనిఖీ చేశారు. ఫుడ్ కమిటీ లో సభ్యులుగా ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అందిస్తున్న భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల ముడిసరుకుల గడువు వివరాలు పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆహార పదార్థాల గడువు తేదీ రిజిస్టర్లలో తప్పనిసరి నమోదు చేసి, ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ ఉండాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న విద్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారితో పాఠాలు చదివిపించారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విషయంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. "ప్రజాపాలన-ప్రగతి



ప్రణాళిక" లో భాగంగా వసతి గృహాల్లో సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా చేపట్టాలని వివరించారు. అవసరమైన చిన్న చిన్న రిపేర్లకు సంబంధించిన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారురాలు సుల్తానా కు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నందున లబ్ధిదారు కుటుంబ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఇందిరమ్మ ఇంటిని కట్టించినందుకు ప్రభుత్వానికి లబ్ధిదారురాలు కృతజ్ఞతలు తెలిపారు. తన సొంత ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డిటిడిఓ అంబాజీ, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత రావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, గ్రామ సర్పంచ్ మల్లేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య :63..**



జగిత్యాల: ఏప్రిల్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి): ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### తడ్కల్ లో ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి,కంగ్టి,ఏప్రిల్ 20,( తెలంగాణ వాణి ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని ధర్మారం లక్ష్మి రాజిరెడ్డి, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తయిన సందర్భంగా సోమవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి,తో కలిసి ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్వొంతిటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పందరి నాయక్,కృష్ణారెడ్డి, డాక్టర్ హామీద్, ముల్తాని బాబు సబ్, ఆకుల రాములు, జైపాల్,చాకలి అంబయ్య,గ్రామ పాలకవర్గం సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద రూపాయల అప్పు ఇవ్వనందుకు దాడి

### దంపతులపై దాడిలో భర్త మృతి

మంచిర్యాల, ఏప్రిల్20 : మంచిర్యాలలో దారుణం చోటుచేసుకుంది. అప్పు ఇవ్వలేదన్న కోపంతో ఓ వ్యక్తి ఘాతుకానికి ఒడిగట్టాడు. దంపతులపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో భర్త చనిపోగా.. భార్య పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. దండేపల్లి మండలం ముత్యంపేటకు చెందిన శంకరయ్య దుకాణం నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఓ వ్యక్తి దుకాణం దగ్గరకు వచ్చాడు. 100 రూపాయలు అప్పు ఇవ్వమని అడిగాడు. ఇందుకు శంకరయ్య ఒప్పుకోలేదు. దీంతో ఆ వ్యక్తి గొడవకు దిగాడు. గొడవ చిలికిచిలికి గాలివానలా మారింది. విచక్షణ కోల్పోయిన ఆ వ్యక్తి శంకరయ్యపై కత్తితో దాడి చేశాడు. అడ్డం వచ్చిన శంకరయ్య భార్యపై కూడా దాడి చేశాడు. దాడి అనంతరం అక్కడినుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడ్డ శంకరయ్య దంపతులను స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శంకరయ్య ప్రాణాలు విడిచాడు. ఆయన భార్య పరిస్థితి విషమంగా ఉంది. ఇక, సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు

**ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే భూములు సేకరించాలి**

**గడ్డ పోతారం పరిధిలో నూతన ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటుకు కసరత్తు**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం**

పటాన్ చెరు (తెలంగాణ వాణి రిపోర్టర్) ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం అంశంలో అలసత్వం వహించ వద్దని, నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్ చెరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్లు, విద్యుత్, నీటిపారుదల, పిసిబి, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, జల మండలి, పరిశ్రమలు, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, నిర్దేశించిన సమయంలో తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐదు మున్సిపాలిటీలకు మంజూరైన 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని 9 డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంతో చర్చించి మరిన్ని నిధులు కేటాయించ బోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ పరిధిలో 23 కోట్ల రూపాయలతో 55 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచి నీటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జలమండలి జిఎం శ్రీనివాస్ కు సూచించారు. నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఇప్పటికే జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి పంపిణీ అంశంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు. బల్దియా పరిధిలోని పార్కుల సుందరీకరణ కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో విద్యుత్, జలమండలి, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ మూలంగా ప్రభుత్వ భూముల లభ్యత అత్యంత ఆవశ్యకమని.. ప్రజా ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. ఇందుకు భిన్నంగా పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలకు కేటాయిస్తే ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని నల్తూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని.. అతి త్వరలో



శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు కోసం భూమి కేటాయింపు జరిగిందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఇదే సర్వే నంబర్ లో ఎస్టిపి కోసం కేటాయించిన 10 ఎకరాల భూమిని ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా రద్దు చేయాలని కలెక్టర్ ని కోరనున్నట్లు తెలిపారు. గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్ టీ పి ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన గ్రామాలలోని గ్రామ కంఠాల పరిధిలో ఇళ్ల అనుమతుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించ కూడదని, నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## ఇప్పటికీ రూ.3వేల ఫోన్ వాడుతున్న ఎల్‌బీ శ్రీరామ్..



తెలుగు సినీ ప్రముఖుడు, హాస్యనటుడు ఎల్‌బీ శ్రీరామ్ తన డిజిటల్ అలవాట్లు, జీవితం పట్ల తన దృక్పథం గురించి వివరించారు. తాను రూ.30 వేల ఫోన్‌ను కొనుగోలు చేసే స్థోమత ఉన్నప్పటికీ, కేవలం రూ.3 వేల విలువైన సాధారణ ఫోన్‌ను మాత్రమే వాడతానని ఆయన వెల్లడించారు. అధిక మొబైల్ ఫోన్ వాడకం వల్ల తనలో భయం నెలకొందని, ఇది సృజనాత్మకతకు ఆటంకం కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక దశలో ల్యాండ్‌లైన్ ఫోన్‌ను వాడాలని కూడా ప్రయత్నించినట్లు శ్రీరామ్ తెలిపారు. సోషల్ మీడియా, ముఖ్యంగా ఫేస్‌బుక్‌లో తన స్నేహితులు పెట్టే కామెంట్లు, వాటికి స్పందించాలనే కోరిక, లైక్‌లు కొట్టడం వంటివి తీయతియ్యగా ఉన్నా, ఇవి తన సృజనాత్మకతను ఆపివేస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "నాకూ అందరిలాగే 24గంటలే ఉన్నాయి, 25 గంటలు లేవు. ఆ జబ్బులో పడిపోతే క్రియేషన్ చేయలేను" అని ఆయనస్పష్టం చేశారు. అందువల్ల, తాను పని కోసం టాబ్లెట్‌ను వాడతానని, షార్ట్ ఫిలిమ్స్, ఫేస్‌బుక్ వంటి అవసరాలను దాని ద్వారా తీర్చుకుంటానని చెప్పారు. జేబులో ఫోన్ పెట్టుకు తిరిగితే మాటిమాటికి వాడేస్తామని, ఎక్కడో ఒకచోట పెడితే పరిమితంగా వాడతామని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రానిక్ పరికరాలను అధికంగా వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, ఈ వయసులో కొత్తగా అనారోగ్యాలు తెచ్చుకోవడం అవసరం లేదని శ్రీరామ్ సూచించారు. అనారోగ్యం వస్తే ఆసుపత్రి పాలైతే ఆస్తులు కరిగించుకోవడానికి తన వద్ద సంపద లేదని, తన జాగ్రత్తలో తానుంటానని అన్నారు. తెలియని రోగాలు ఎన్నో పొంచి ఉన్నాయని, ఎప్పుడు ఏది కాపుకాసి ఉందో తెలియదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. థర్డ్ స్టేజ్‌లో వచ్చే వ్యాధుల గురించి, ఆరు నెలలకొకసారి చెకప్‌లు చేయించుకోవాలనే సూచనల గురించి మాట్లాడుతూ, చాలాసార్లు మిషన్లు నార్మల్ అనే రిపోర్ట్‌లు ఇస్తాయని, కానీ సడన్‌గా ఏదో కొంపముంచుతుందని అన్నారు. మృత్యువు లక్ష మార్గాల్లో వెంటాడుతుందని, 99,999 జాగ్రత్తలు తీసుకున్నా ఆ లక్షవది ఎక్కడో తెలియకుండా ఉంటుందని శ్రీరామ్ తాత్వికంగా మాట్లాడారు. ఈ చర్చ ఇలా తెల్లవార్లు మాట్లాడుకున్నా ఎక్కడికో వెళ్తుందని ఆయన పేర్కొన్నారు.

# సినిమా

## సబ్‌స్క్రిప్షన్ వార్తలపై అనన్య నాగళ్ల క్లారిటీ ఇదే!



ఇటీవల యాంకర్, నటి విష్ణుప్రియ తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో సబ్‌స్క్రిప్షన్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా, ఆమెపై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారి కోసం ఆమె స్పెషల్‌గా వీడియోలు, ఫొటోలు పెడుతూ, డబ్బు సంపాదిస్తుందని, తద్వారా కుర్రాళ్లను తప్పుదోవ పట్టిస్తోందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో ఆమె పోలీసుల విచారణను సైతం ఎదుర్కొంటున్నారు. ఇప్పుడామె బాటలోనే తెలుగుహీరోయిన్ అనన్య నాగళ్ల కూడా సబ్‌స్క్రిప్షన్ అంటూ తెగ హడావుడి చేస్తోన్నట్లుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. కానీ, ఆమె పేజీకి వెళ్లి చూస్తే, ఆ ఆప్షన్‌కనిపించడం లేదు. దీంతో వ్యవహారమంతా గందరగోళంగా మారింది. ఈ విషయంలో తనని అందరూ తప్పుగా అర్థం చేసుకుంటున్నారని భావించిన అనన్య నాగళ్ల తాజాగా తన ఇన్‌స్టా వేదికగా ఈవిషయమై క్లారిటీ ఇచ్చారు. "నేనుఈ సబ్‌స్క్రిప్షన్ ద్వారానా అభిమానులకు, ప్రజలకుదగ్గర కావడం కోసం మాత్రమే నేను ఈ ఆప్షన్ ఎంచుకున్నాను తప్పితే, ఇతరత్రా వాటి కోసం కాదు. ఈ ఆప్షన్ ద్వారా నా జీవితంలో నాకు జరిగినవి, జరుగుతున్నవి ప్రజలకు తెలియజేసి నాకు తోచిన విధంగా అందరికీ సహాయపడాలనే సదుద్దేశంతోనే నేను సబ్‌స్క్రిప్షన్ ఎంచుకున్నాను. ఈ సబ్‌స్క్రిప్షన్ పెట్టినప్పుడే నేను ఏమనుకున్నానంటే.. రెగ్యులర్‌గా అందరితో కాంటాక్ట్‌లో ఉండాలి, కనెక్ట్ అవ్వాలి.. అలాగే ఒకరికొకరం కమ్యూనిటీగా ఉంటూ గ్రో అవ్వాలనేది నా ఉద్దేశ్యం. నాకు లైఫ్‌లో యూస్‌ఫుల్ అయిన ఎక్స్‌పీరియన్సెస్, ప్రాక్టీసెస్, నా డైలీ రొటీన్ మీతో షేర్ చేయాలి. అండ్ మీ దగ్గర నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవాలని నేను అనుకున్నాను. అంతేకాదు, ఈ సబ్‌స్క్రిప్షన్ ద్వారా వచ్చిన అమౌంట్‌తో మంత్లీ సొసైటీకి ఏదైనా చిన్న హెల్ప్ చేద్దామనేది నా మోటో" అని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ వీడియోలో ఆమె ఓ టిప్ కూడా చెప్పారు. 'ఓం నమః శివాయ' అనే మంత్రాన్ని 21డేస్ 108 టైమ్స్ డైలీ జపిస్తే, మనకే తెలియకుండా మనకి చాలా పీస్‌ఫుల్‌గా ఉంటుందని, యాంగ్జైటీ తగ్గుతుందని, మెంటల్లీ కామ్ అయిపోతుందని ఆమె ఇందులో తెలిపారు. ఇలాంటి విషయాలతో పాటు, నా షూటింగ్స్‌కు సంబంధించి కొన్ని ఎక్స్‌క్లూజివ్ విశేషాలు తెలిపేందుకే సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ తీసుకున్నట్లుగా అనన్య నాగళ్ల క్లారిటీ ఇచ్చారు.

## చేతి నిండా ప్రాజెక్టులతో రాశీ ఖన్నా ఫుల్ బిజీ!



తెలుగులో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి రాశీ ఖన్నా, ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలతో దూసుకెళ్తున్నారు. దక్షిణాదిలో విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తూనే, హిందీలోనూ చేతి నిండా క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా మారారు. ప్రస్తుతం ఆమె ప్రముఖ దర్శకుడు అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న ఓ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా, రాశీ ఖన్నా కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ సెట్లోని సరదా క్షణాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. సహనటి విద్యా బాలన్ తనకు ప్రేమగా ఓ బాక్స్ డోనట్స్ బహుమతిగా ఇచ్చారని, ఆ ఫొటోలను షేర్ చేశారు. "ఈ డోనట్స్ అందించిన స్వీటెస్ట్ విద్యా బాలన్ మ్యామ్‌కు థ్యాంక్స్" అంటూ తన పోస్టులో రాశీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రాశీ ఖన్నా నటించిన 'లుక్కే' అనే వెబ్ సిరీస్ మే 8న అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. 8 ఎపిసోడ్ల ఈ మ్యూజికల్ యాక్షన్ డ్రామా సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషించారు. వీటితో పాటు షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి 'ఫర్జీ' సీజన్ 2లో, విక్రాంత్ మాస్సేతో 'తలాఖో మే ఏక్', ఆర్. మాధవన్‌తో 'బ్రిడ్జ్' వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు కూడా రాశీ చేతిలో ఉన్నాయి.

## కృష్ణావతారం చిత్రంలో సత్యభామగా సంస్కృతి జయాన





ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ మనవరాలు సంస్కృతి జయానా సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. రాజకీయ, వ్యాపార నేపథ్యం ఉన్న ఆమె సినిమాల్లోకి రావడం విశేషం. కమర్షియల్ బాలీవుడ్ సినిమాతో కాకుండా భక్తి నేపథ్యం ఉన్న పౌరాణిక చిత్రం 'కృష్ణావతారం పార్ట్-1: ది హార్ట్' చిత్రంతో ఆమె వెండితెరకు పరిచయమవుతున్నారు. ఇందులో ఆమె శ్రీకృష్ణుని భార్య సత్యభామ పాత్రలో కనిపిస్తున్నారు. కేవలం ఒక పాత్రలా కాకుండా.. ఈ కథ మొత్తం సత్యభామ కోణంలోనే సాగుతుండటం గమనార్హం. ఇందులో సిద్ధార్థ్ గుప్తా శ్రీకృష్ణుడిగా నటిస్తుండగా.. రాధగా సుస్మితా భట్, రుక్మిణిగా నివాసిని కృష్ణన్ నటిస్తున్నారు. హార్దిక్ గజ్జర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 7న థియేటర్లలో విడుదల కానుంది. నటిగా కృష్ణావతారం ఆమెకు తొలి చిత్రం. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా 3.5 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. సంస్కృతి జయనా నటి మాత్రమే కాదు. సక్సెస్‌ఫుల్ వ్యాపారావేత్త కూడా. న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో నటన-నృత్యంలో శిక్షణ పొందారు. 16 ఏళ్ల వయసులోనే తన సొంత ఫ్యాషన్ బ్రాండ్‌ను ప్రారంభించి జిమ్మీ చూ, బొట్టెగా వెనెటా వంటి గ్లోబల్ బ్రాండ్‌లతో కలిసి పని చేసిన అనుభవం ఆమెకు ఉంది.

### విజయ్ దేవరకొండ-శౌర్యువ్ చిత్రం ప్రారంభం..

## ముహూర్తం షాట్ కు నాని క్లాప్

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రారంభించారు. 'హాయ్ నాన్న' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న శౌర్యువ్‌తో ఆయన ఈ చిత్రాన్ని చేస్తున్నారు. హైదరాబాద్‌లో సోమవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి న్యాచురల్ స్టార్ నాని ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు.ముహూర్తపు సన్నివేశానికి నాని క్లాప్ కొట్టి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, నాని కలిసి ఉన్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇద్దరు ప్రముఖ హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.'హాయ్ నాన్న'కు అద్భుతమైన సంగీతం అందించిన హేషమ్ అబ్దుల్ వహాబ్, ఈ చిత్రానికి కూడా





స్వరాలు సమకూర్చనున్నారు. ప్రస్తుతం సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. విజయ్ దేవరకొండ తన ప్రస్తుత కమిట్‌మెంట్లు పూర్తి చేసిన వెంటనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొంటారని తెలుస్తోంది. నటీనటులు, ఇతర సాంకేతిక సిబ్బంది వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇంతకుముందే, దీనిపై విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. "ఈ భయపెట్టే సినిమాను రూపొందించేందుకు ఒక అద్భుతమైన గ్లోబల్ టీమ్‌ను పరిచయం చేస్తున్నా. శౌర్యువ్ అద్భుతమైన ఆలోచనలకు, ఆయనలోని తీవ్రతకు వీరు తోడవుతున్నారు. ఈ సినిమా కోసం నా సర్వస్వం ఇస్తాను" అని పేర్కొన్నారు

## చంటిగాడు లోకల్.. పూరీ జగన్నాథ్ జర్నీపై విజయ్ సేతుపతి పవర్‌ఫుల్ మెసేజ్



క్లాస్, మాస్ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే ఇలాంటి డైలాగ్స్ ఎన్నో రాసి ప్రేక్షకులను ఆలోచింపజేయడం ఒక్క పూరీకే సాధ్యమవుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇండస్ట్రీకి బ్లాక్ బస్టర్స్ హిట్టు వన్ ఆఫ్ ది లీడింగ్ డైరెక్టర్లలో ఒకరిగా నిలిచినపూరీ సినీ పరిశ్రమలోకి ఎంట్రీఇచ్చి 26సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా పూరీతో కలిసి పనిచేస్తున్న యాక్టర్ విజయ్‌సేతుపతి ఓ మెసేజ్‌ను అందరితో పంచుకున్నాడు.సినిమాతో 26 ఏండ్లుగా ప్రయాణం సాగించడం కేవలం మైల్‌స్టోన్ మాత్రమే కాదు.. ఇది ధైర్యం,

పవర్ ఫుల్ మాస్ డైలాగ్స్‌తో మెసేజ్‌తోపాటు ఎంటర్‌టైన్‌మెంట్ అందించే డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు పూరీ జగన్నాథ్. పవన్‌కల్యాణ్, రవితేజ, మహేశ్ బాబు, నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఇలా ఎంతోమందికి బ్రేక్ ఇవ్వడమే కాదు ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టాడు ఈ డాషింగ్‌డైరెక్టర్. 1) సిటీకి ఎంతోమంది కమిషనర్లు వస్తుంటారు.. పోతుంటారు.. చంటిగాడు లోకల్.. 2) ఎప్పుడొచ్చామన్నది కాదన్నయ్యా బుల్లెట్ దిగిందా లేదా..? 3) పది మందిని మోసం చేస్తే ఎంతో కొంత బాగుపడతావ్.. నిన్ను నువ్వు మోసం చేసుకుంటే సంకనాకి పోతావ్.. 4) రేప్ చేశామని ఒప్పుకునే దమ్ము మాకుంది.. మమ్మల్ని శిక్షించే ధైర్యం మీకుందా..? అంటూ

ధృఢ విశ్వాసం, నిర్భయమైన స్వరంతో నిర్మించబడ్డ వారసత్వం. ప్రియమైన పూరీ సార్ మీతో 'స్లమ్ డాగ్-33 టెంపుల్ రోడ్'కు పనిచేయడం ఆనందంగా ఉంది. యాక్టర్లుగా మేము ఎప్పుడూ మమ్మల్ని నమ్మి సౌకర్యవంతమైన జోన్లను దాటి చూపించే దర్శకుల కోసం ఎదురుచూస్తుంటాం. మీరు ఆ పనిని అవిశ్రాంతంగా పూర్తి చేశారు. ఈ సినిమా కోసం పనిచేస్తున్న మాకందరికీ స్లమ్ డాగ్-33 టెంపుల్ రోడ్ చాలా ప్రత్యేకమైనదిగా గుర్తు పెట్టుకునేలా ఉంటుంది. ప్రభావవంతమైన స్టోరీ టెల్లింగ్‌తో మీ విజయ పరంపరను కొనసాగించాలని ఆశిస్తున్నానని.. పూరీతో లొకేషన్‌లో తీసిన వర్కింగ్ స్టిల్స్‌ను షేర్ చేస్తూ ట్వీట్ చేశాడు విజయ్ సేతుపతి.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్..

# నిలిచిపోయిన రిటర్న్లు.. రీసేల్ మార్కెట్ వెలవెల!



హైదరాబాద్, : హైదరాబాద్ నగరం నలుమూలలా ఇప్పుడు ఆకాశహర్మ్యాలే కనిపిస్తున్నాయి. అపరిమితమైన ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ సౌలభ్యంతో బిల్డర్లు 40-50 అంతస్తుల మేర భవనాలను నిర్మిస్తున్నారు. అయితే, పైకి చూడముచ్చటగా కనిపిస్తున్న ఈ భవనాల వెనుక ధరలు, అయోమయ మౌలిక వసతులు దాగున్నాయనే చర్చ మొదలైంది. హైదరాబాద్‌లో రూ. 2 కోట్ల పైబడిన ఫ్లాట్ల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ ఈ ధరలకు కేంద్రబిందువుగా మారింది. అయితే కొత్త లాంచ్‌లలో ఉన్న జోరు రీసేల్ మార్కెట్‌లో లేకపోవడం, మౌలిక సదుపాయాల కొరత వంటివి ఇన్వెస్టర్లను, గృహ కొనుగోలుదారులను కలవరపెడుతున్నాయి. 2026 మొదటి త్రైమాసికంలో కొత్త ప్రాజెక్టుల లాంచ్‌లు ఏకంగా 46శాతం పడిపోవడం మార్కెట్ మందగమనానికి సంకేతంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా, ముఖ్యంగా రెడిట్ వంటి ప్లాట్‌ఫామ్స్‌లో నెటిజన్లు లేవనెత్తుతున్న ప్రశ్నలు ఇన్వెస్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. "హైటెక్ సిటీ, గచ్చిబౌలి ప్రాంతాల్లో చదరపు అడుగుకు రూ. 8,000 నుంచి రూ. 12,000 వసూలు చేస్తున్నారు. కానీ, వర్షం వస్తే ఆ రోడ్లపై నడవగలమా? డ్రైనేజీ వ్యవస్థ ఉందా? కనీసం తాగునీటి సరఫరా ఉందా?" అని కొనుగోలుదారులు నిలదీస్తున్నారు. పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో సుమారు 20,000కు పైగా లగ్జరీ యూనిట్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. ఈ భారీ భవనాల్లో వేల సంఖ్యలో కుటుంబాలు చేరితే, ఇప్పటికే ఊపిరాడని ట్రాఫిక్‌తో సతమతమవుతున్న ఆ ప్రాంత మౌలిక వసతులు ఆ భారాన్ని మోయగలవా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. సరైన రోడ్లు, డ్రైనేజీ లేని చోట రూ. 2 కోట్లు పోసి ఫ్లాట్ కొనడం 'లగ్జరీ' అనిపించుకుంటుందా లేక 'నరకం' అవుతుందా అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఎప్పుడైనా రీసేల్ మార్కెట్ బలంగా ఉంటేనే ఆ రంగం ఆరోగ్యంగా ఉన్నట్టు లెక్క అని నిపుణులు చెబుతుంటారు. కానీ హైదరాబాద్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది.: మూడేళ్ల క్రితం ఒక కోటి రూపాయలు పెట్టి కొన్న ఫ్లాట్, ఈరోజు అమ్మాలంటే కొనేవారే లేరు! ఒకవేళ ఉన్నా, కొన్న ధరకే అడగడం లేదా అంతకంటే తక్కువకు బేరం చేయడం ఇన్వెస్టర్లను ఆందోళనకు గురిచేస్తోంది. బ్యాంకు వడ్డీలు కలుపుకుంటే, మూడేళ్ల తర్వాత ఆ ఆస్తి విలువ పెరగకపోగా, ఇన్వెస్టర్లు నికరంగా నష్టపోతున్నారు. "మా స్నేహితుడు పెట్టుబడి కోసం లగ్జరీ అపార్ట్‌మెంట్ కొన్నాడు, ఇప్పుడు బయటపడలేకపోతున్నాడు," అని ఒక బాధితుడు పేర్కొన్నాడు. నివాస యోగ్యం కాని ప్రాంతాలు: భారీ నిర్మాణాల వల్ల వచ్చే దుమ్ము, తక్కువ జనాభా వంటి కారణాలతో కొత్త కమ్యూనిటీలు కేవలం పేరుకే 'హైటెక్'గా మిగిలిపోతున్నాయని, పాత నగరంలో ఉన్న సౌకర్యం, అనుబంధం ఇక్కడ లేవని కొందరు అభిప్రాయపడుతున్నారు.

హైదరాబాద్? రియల్ ఎస్టేట్- అసలు ఈ డిమాండ్‌ను నడిపిస్తోంది ఎవరు?: ధరలు ఇంతలా ఉన్నా, కొత్త లాంచ్‌లలో బుకింగ్స్ జరుగుతున్నాయని బిల్డర్లు చెబుతున్నారు. దీని వెనుక ప్రధానంగా మూడు శక్తులు ఉన్నాయి:ఐటీ రంగంలోని సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, భారీగా ఈ-సాప్స్ పొందిన టెక్కీలు ఆఫీసులకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో ఈ భారీ ధరలకు వెనకాడటం లేదు.: డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం ప్రవాస భారతీయులకు కలిసి వస్తోంది. వారు హైదరాబాద్‌ను ఒక సురక్షితమైన ఇన్వెస్ట్‌మెంట్ జోన్‌గా చూస్తున్నారు.: తెలంగాణలో భూముల ధరలు పెరగడంతో, తమ ఊర్లలో భూములు అమ్మిన వారు ఆ డబ్బును నగరంలోని లగ్జరీ ఫ్లాట్లపై పెడుతున్నారు.: బిల్డర్లు ఎక్కువ అంతస్తులు కట్టే అవకాశం ఉండటంతో క్లబ్‌హౌస్‌లు, గ్రీన్ స్పేస్‌లు వంటి సౌకర్యాలతో ప్రాజెక్టులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.

2026 మొదటి త్రైమాసికం: ఒక హెచ్చరిక!: నోబ్రోకర్ నివేదిక ప్రకారం, 2026 క్యూ1లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ భారీ కరెక్షన్‌ను చూసింది. నివాస గృహాల లాంచ్‌లు ఏకంగా 46% పడిపోయాయి. గతంలో నెలకువేల సంఖ్యలో కొత్తయూనిట్లు మార్కెట్‌లోకి వచ్చేవి, కానీ మార్చి నెలలో కొత్త సరఫరా దాదాపు శూన్యం. హైదరాబాద్‌లో 80శాతం కంటే ఎక్కువ ఫ్లాట్లు 3బీహెచ్?కే లేదా అంతకంటే పెద్దవి మాత్రమే ఉంటున్నాయి. సగటు ఫ్లాట్ సైజు 2,050 చదరపు అడుగులుగా ఉంది. సామాన్య మధ్యతరగతి వ్యక్తికి అవసరమైన 2బీహెచ్ కే లేదా చిన్న ఫ్లాట్లు మార్కెట్ నుంచి మాయమైపోతున్నాయి. దీనివల్ల దాదాపు 84% మంది కొనుగోలుదారులు "అఫర్డబిలిటీ స్ట్రెస్" (ధర భరించలేకపోవడం) ఎదుర్కొంటున్నారు.

హైదరాబాద్? రియల్? ఎస్టేట్- భవిష్యత్తు ఏంటి?: అపరిమిత ఎఫ్?ఎస్?ఐ అనేది ఒక వరంలా కనిపించినా, అది నిర్మాణ వ్యయాన్ని కూడా విపరీతంగా పెంచేస్తోంది. ఆకాశహర్మ్యాలు కట్టాలంటే కావాల్సిన ఇంజనీరింగ్ టెక్నాలజీ, సేఫ్టీ సిస్టమ్స్ వల్ల బిల్డర్లపై భారం పడుతోంది. అది తిరిగి కస్టమర్ల మీదనే పడుతోంది. మౌలిక వసతులు మెరుగుపడకుండా కేవలం భవనాలు మాత్రమే పెరిగితే, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బబుల్ పేలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బసవేశ్వరుడు బాటలో నడుద్దాం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్ (తెలంగాణ వాణి) గాజుల రామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీలో శ్రీ బసవేశ్వర మైత్రి సేన , కర్ణ భక్తుల సంక్షేమ సంఘం, గాజుల రామారం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బసవేశ్వర మహారాజ్ 893వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ , ముఖ్యఅతిథిగా హాజరై బసవేశ్వర మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులార్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జాతి అంతా ఒక్కటే అనే భావనతో జీవించిన మహానుభావుడు బసవేశ్వరుడు అని, బసవేశ్వరుడి బాటలో మనుషులంతా ఒక్కటేననే భావనతో ప్రజలంతా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణభక్తులు సంక్షేమ సంఘం కార్యవర్గ కమిటీ అధ్యక్షులు వాసా సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఉ కోశాధికారి తమ్మా రామచంద్ర మూర్తి, ముఖ్య కార్యదర్శి తాడి శెట్టి జయచంద్ర మోహన్, సహాయ కార్యదర్శులు సమతం భీమేశ్వరరావు , తాడిశెట్టి శ్రీనివాస్ (వాసు), మాజీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, వీరయ్య చౌదరి, చిన్నా చౌదరి, సాయిబాబా, శివా నాయక్, పి.గోపాల్ యాదవ్, పలు డివిజన్లకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి బ్యూరో (తెలంగాణ వాణి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం టేకులపల్లి మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వంట తయారీ ప్రక్రియను తనిఖీ చేసి, విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్యం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు . ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్, అది ఎప్పుడు ఏర్పాటు చేశారో, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు వినియోగంలో లేదో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమస్య ఉండటంతో ప్లాంట్‌ను ఉపయోగించలేకపోతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే త్రీఫేస్ కరెంట్ సమస్యను పరిష్కరించి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం టేకులపల్లి మండలం నంద్యా తండాలోని ఏకలవ్య పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సదుపాయాలు, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి రోజువారీ శుభ్రత నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని , పాఠశాలలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని, సంబంధిత సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత పనులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేసి, నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌లో ఉంచిన కూరగాయలను పరిశీలించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తాజా కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. కూరగాయలను నేలపై ఉంచడంపై వార్డెన్‌ను ప్రశ్నించి, వెంటనే ర్యాక్‌లు ఏర్పాటు చేసి శుభ్రంగా నిల్వ చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్ వీరభద్రం, ప్రిన్సిపల్ రవీంద్ర, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా కృషి చేయాలి

### - చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



చౌటుప్పల్, ఏప్రిల్ 20 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొన్ని బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బడిబాట కార్యక్రమాన్ని ఎవరూ కూడా నిర్లక్ష్యం చేయకుండా ఉపాధ్యాయులు అందరూ తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాలైనటువంటి మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్స్, భోజనం, రాగి జావా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు బాలకృష్ణారెడ్డి, వెంకటేష్, సంతోష్, శివాజీ, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి



నిజామాబాద్, ఏప్రిల్ 20 : (తెలంగాణ వాణి ప్రతినిధి): శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాలసముదాయం (కలెక్టరేట్) లో నిర్వహించిన ఈ వేడుకలలో ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. కుల,మత, లింగ, వర్గ, వర్ణ భేదాలకు వ్యతిరేకంగా బసవేశ్వర చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. అందుకే ఆయనను విశ్వ గురువుగా, గొప్ప దార్శనికుడిగా, సంస్కారవాదిగా ప్రపంచం కీర్తిస్తుందని గుర్తు చేశారు. మహనీయుల ఆలోచన విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. వీరశైవ సమాజ్ ప్రతినిధులు మాట్లాడుతూ, రుద్రభూమి ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి నర్సయ్య, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వీరశైవ సమాజ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి బస్వరాజ్, ప్రతినిధులు ససిద్ధి రాములు, రాజు, సంతోష్, నాగరాజు, సదాశివ్, కాశీనాథ్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

**-పాఠశాలలు,వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**-గిరివాణి,ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

**-జిల్లా కలెక్టర్,ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్**



ములుగు, ఏప్రిల్20(తెలంగాణ వాణి):విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గిరివాణి, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి -గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను స్వయంగా కలెక్టర్‌కు అందించారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి 96,ప్రజావాణి కార్యక్రమానికి 26,మొత్తం 122 ఫిర్యాదులు అందాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పాఠశాలలు, వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం వాటిని పర్యవేక్షించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. వంటశాల,స్టోర్ రూమ్,క్యాంపస్ పరిసరాలు, మరుగుదొడ్లు,తాగునీటి వసతి లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను వెంటనే అందించాలని స్పష్టం చేశారు.

## నగరంలో జంట హత్యల కలకలం

హైదరాబాద్ : నగరంలోని పాతబస్తీ మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జంట హత్యలు కలకం సృష్టిస్తున్నాయి. నూరుఖాన్ బజార్‌లో అదిల్ ఖాన్ అనే వ్యక్తి అతని సోదరుడు అఖ్వీల్ ఖాన్, అజ్మీరి బేగం అనే ఇద్దరిని ఇంట్లో దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం తో ఆధారాలు సేకరిస్తూ, కేసు నమోదు చేసి హత్యకు గల కారణాలు పై ఆరా తీస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.



## అంగన్వాడి టీచర్ల సమస్యలను సీఎం తో మాట్లాడి పరిష్కరిస్తా

**అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.**

చౌటుప్పల్, ఏప్రిల్ 20 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి): గత పాలకుల పాలనలో ప్రజా సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలు,ఎంపీలకు ఉండేది కాదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకఏ చిన్న ప్రజా సమస్యలైనా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలకు ఇతర ప్రజాప్రతినిధులకు ఉందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న 357 మంది అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న చిన్నారులకు యూనిఫార్మ్స్ ను అందజేశారు. అంగన్వాడీ టీచర్లు సమాజంలో గురుతల బాధ్యతను నిర్వహిస్తున్నారని పేరుకు వాళ్లు చేసే పోస్ట్ చిన్నదైనా బాధ్యతలు మాత్రం పెద్దవన్నారు. ఆరు సంవత్సరాల లోపు బాల బాలికల ను కన్నతల్లు లాగా కంటికి రెప్పలా చూసుకుంటున్నారని వారికి ప్రభుత్వం ఎంత చేసిన తక్కువేనన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి నేరుగా తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్సుని సందర్శించి సొంతంగా తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను స్వయంగా రుచి చూశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com